


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 29-03-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 172 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గాజువాక టీడీపీలో ముసలం..

- వార్డుల వారీగా కార్యకర్తల దూరం
- ఎమ్మెల్యే వ్యవహారశైలితో బేజారు



8లో..

## అభివృద్ధి, అవినీతి మధ్య పోరు

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



2లో..

## భీమిలిలో కథ అడ్డం తిరిగింది..!!

భీమిలి కోట తమదేనంటున్న టీడీపీ శ్రేణులు



8లో..

### విశాఖ అభివృద్ధికి

# మరింత కృషిచేస్తా



**పారిశ్రామికాభివృద్ధితోనే ఆర్థికాభివృద్ధి**

**రాష్ట్ర ఐటీ శాఖ ఆపద్ధర్మ మంత్రి నారా లోకేష్**

విశాఖ సిటీః ఇప్పటికే విశాఖను అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించామని, తాము అధికారంలోకి వస్తే విశాఖలో పారిశ్రామికాభి వృద్ధికి మరింత కృషి చేయడం

తరువాయి 2లో..

### అధికారంలోకి

# ఖచ్చితంగా వస్తాం

- ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు కట్టిస్తాం
- వైకాపా అధ్యక్షుడు జగన్ హామీ



వినుకొండ (గుంటూరు): చంద్రబాబు ఇచ్చే రూ.3 వేలకు మోసపోవద్దని, 20 రోజుల్లో వైకాపా అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువులు సైతం ఉచితంగా చదివిస్తామని చెప్పారు. గుంటూరు జిల్లా వినుకొండలో జగన్ రోడ్ షో నిర్వహించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక సున్నా వడ్డీలతో రుణాలు ఇవ్వలేదు. ఇది ప్రతి పొదుపు సంఘాల మహిళలు గుర్తించాలి. ఎన్నికల తేదీ వరకూ ఎన్ని రుణాలుంటాయో అన్నీ నాలుగు దఫాలుగా మళ్లీ మీ చేతుల్లోనే పెడతా. 45 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న ప్రతి ఒక్కరి కోసం వైఎస్ఆర్ చేయూత అనే పథకం తీసుకొస్తాం. ప్రతి మహిళకు రూ.75 వేలు సాయం చేస్తాం. చంద్రబాబు చేసిన రుణమాఫీ కనీసం వడ్డీలకు కూడా సరిపోలేదు. అధికారంలోకి వచ్చాక రాబోయే మే నెల వచ్చేసరికి పెట్టుబడి కోసం రైతుల చేతిలో రూ.12,500 పెడతాం. విడతల వారీగా పెట్టుబడి కోసం మొత్తం రూ.50 వేలు అందిస్తాం. అంతేకాక ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా అందుకు గ్యారంటీ ఇస్తాం. చంద్రబాబు అందరికీ ఇళ్లు కట్టించలేదు. మేం అధికారంలోకి వచ్చాక కచ్చితంగా ఏడాదికి 5 లక్షల ఇళ్లు కట్టిస్తాం. రాబోయే ఐదేళ్లలో మొత్తం 25 ఇళ్లు నిర్మించి పేదలకు అందజేస్తాం. అని జగన్ హామీ ఇచ్చారు. కేవలం ఒక నెల

తరువాయి 2లో..

### విశాఖ జిల్లాలో

## భారీగా నగదు సీజ్

విశాఖ క్రైం: కశింకోట మండలం తాళ్లపాలెం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో రూ.7.55 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడుకు చెందిన రఫిక్ అనే యువకుడ్ని అరెస్ట్ చేశారు. ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో మూడు సెల్‌ఫోన్లు, నగదును సీజ్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు

అనంతపురం: ఏపీ అభివృద్ధి చూసి పక్క రాష్ట్ర సీఎం ఓర్వలేకపోతున్నారని ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అందుకే జగన్‌తో కలిసి కుట్రలు పన్నుతున్నారని విమర్శిం చారు. అమరావతికి శంకుస్థాపన సమయంలో రూ.500 కోట్లు ఇద్దామని తెలంగాణ ప్రభుత్వం అనుకుందట. ప్రధాని రాజధానికి ఏమీ ఇవ్వకపోవడంతో ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. మీ భిక్ష మాకేమీ వద్దు. కావాలంటే నేనే తిరిగి రూ.500 కోట్లిస్తా అని చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా పుట్టపర్తిలో

తరువాయి 2లో..



## వైసిపి అంటే టిడిపికి భయం

ధర్మవరం: అనంతపురం జిల్లా నుంచే 10 వేల మంది యువ రైతుల్ని తయారు చేస్తానని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్ వెళ్లినప్పుడు వ్యవసాయంపై అక్కడ స్ఫూర్తి పొందానని.. ఇక్కడి కంటే దారుణమైన నేల అక్కడ ఉంటుందని చెప్పారు. అక్కడ ఉన్న నీళ్లతోనే విదేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో పంట పండిస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా ధర్మవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పవన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెడుతోందని ఆరోపించారు. రైతులకు భూమి అందించి సాంకేతికత ఉపయోగించి

తరువాయి 2లో..

స్థానికుడే నాయకుడు, నాయకుడే స్థానికుడు

గ్యాస్ సిలండర్ గుర్తుకే మన ఓటు

అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలందరికీ
మీ కొణతాల సీతారాం నమస్కరించి విన్నవించుకుంటున్న విన్నపం



నేను మన జై అనకాపల్లి సేన తరపున ఇండిపెండెంట్‌గా పోటీ చేయుచున్నాను.

మన గుర్తు గ్యాస్ సిలండర్

గ్యాస్ సిలండర్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి
స్థానిక నాయకత్వాన్ని గెలిపిస్తారని ప్రార్థిస్తూ జై అనకాపల్లి సేన

స్థానికుడే నాయకుడు, నాయకుడే స్థానికుడు

మీ స్థానిక సేవకుడు

కొణతాల సీతారాం



మన గుర్తు గ్యాస్ సిలండర్

పోలింగ్ తేది.. 11-4-2019 గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు

# అభివృద్ధి, అవినీతి మధ్య పోరు : కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం : అభివృద్ధికి, అవినీతి మధ్య జరుగుతున్న పోరులో ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టాలని మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 14, 13వార్డుల్లో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అశోక్‌గజపతిరాజు, అసెంబ్లీ అభ్యర్థి అదితి గజపతిరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా హారతులిచ్చి, విజయతిలకం దిద్దారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న దొంగకి అధికారం అప్పగిస్తే భావితరాల భవిష్యత్ అందకార మవుతుందన్నారు. కోడికత్తి పార్టీని అడ్డంపెట్టుకుని ఏపీపై పెత్తనం చేసేందుకు మోదీ సహకారంతో కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఓటర్లను ప్రలోభాలతో లొంగదీసుకోవాలని ప్రతిపక్ష వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

విజయనగరం శాసనసభ అభ్యర్థి అదితి గజపతిరాజు మాట్లాడుతూ గత ఐదేళ్ల తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. చంద్రబాబు పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతోందన్నారు. రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి పార్లమెంట్ సభ్యునిగా తన తండ్రి అశోక్ గజపతిరాజును, తనను శాసనసభ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, మాజీమున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి, పార్టీ నాయకులు ఐవిపి రాజు, డా.వి.ఎస్.ప్రసాద్, బొద్దల నర్సింగరావు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాధ్, ఎస్ఎన్ఎం రాజు, కర్రోతు వెంకటనర్సింగరావు, గణపతినీడి శ్రీనివాసరావు, 14వ వార్డు కౌన్సిలర్ సుంకరి విజయలక్ష్మి, పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, చంటిరాజు, రామకృష్ణ, ప్రకాష్, కంది మురళీనాయుడు, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీను, ముద్దాడ చంద్రశేఖర్, గేదెల ఆదిబాబు, ఎస్‌కెఎం భాషా, మద్దాల ముత్యాలరావు, తోలాపి మోహన్, పాగిరి పైడిరాజు, గోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో పార్టీల ప్రచార హోరు

పెద్దాపురం : పెద్దాపురం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పార్టీల అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో, ప్రచారాల హోరు తీవ్రమైనది. తెలుగుదేశం పార్టీ గురువారం 14,15, 16,18 వార్డులలో కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి అభ్యర్థి చినరాజప్ప వెళ్ళి ఓటర్లను కలిసి, నాలుగున్నర సం॥లలో నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం పనులు వివరించి, మరలా 'తెలుగుదేశం'కి ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

వైయస్ఆర్‌సీపీ తరపున పోటీ చేస్తున్న తోటవాణి పెద్దాపురం పట్టణంలో గల 15,16,17 మొ॥ పలు వార్డులలో ఓటర్లను కలిసి పెద్దాపురానికి ప్రథమ మహిళగా పోటీ చేస్తున్నానని, మహిళగా ప్రతి వారి కష్టంలో పాలు పంచుకొని, ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటానని, ప్రథమంగా మహిళగా నన్ను ఆశీర్వదించమని ఓటర్లను కోరుతున్నారు.

'జనసేన' పార్టీ తరపున అభ్యర్థిగా తుమ్మల రామస్వామి (బాబు) పోటీలో ఉన్నారు. ఈయన స్వగ్రామం పెద్దాపురం మండలం 'పులిమేరు' గ్రామం. ఈయన స్థానికుడు కావడం, విద్యాభ్యాసం పెద్దాపురం చేయడం, పెద్దాపురం, సామర్లకోట, 48 గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి వుండి మార్పు కోసం జనసేన పార్టీ తరపున నన్ను గెలిపించమని కోరుచున్నాను. మూడు పార్టీల అభ్యర్థులు వారి పార్టీల గుర్తు లతో, భారీ వాహనాలతో, కార్య కర్తలతో విస్త్ర తంగా ప్రచారం ప్రారంభించడంతో నియోజకవ ర్గంలో పార్టీల ప్రచార హోరుతో మారు మ్రోగుతున్నాయి.

# మార్టూరులో ప్రచారం నిర్వహించిన పోల్నాటి



అనకాపల్లి : మండలంలో మార్టూరు గ్రామంలో మాజీ జెడ్పీటీసీ పోల్నాటి అప్పారావు తెలుగు దేశంపార్టీని గెలిపించాలని కోరుతూ గురువారం రాత్రి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ సలాది చంద్రవతి, డ్వాక్రా సంఘాల మహిళలు, గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు, సుమారు 250 మంది ఇంటింటికి తిరుగుతూ తెలుగు దేశం పార్టీని గెలిపించాలని అభ్యర్దించారు. ఎమ్మెల్యే పీలా గోవింసత్యనారాయణ, మార్టూరు గ్రామ అభివృద్ధికి ఎంతగానో పనిచేసారన్నారు. తిరిగి ఆయనను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎంపీ అభ్యర్ది ఆడారి ఆనంద్ కుమార్‌ను కూడా రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని పోల్నాటి అప్పారావు కోరారు. రెండువేల రూపాయుల ఫించను మూడువేలు పెంచడమే కాకుండా 55 ఏళ్లకే కొత్త ఫించను ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. రెండు కోట్లరూపాయలతో సిమ్మెంట్‌రోడ్లు మంజూరు చేసారని చెప్పారు. కొన్ని పూర్తి అయ్యాయని మిగిలినవి కూడా పూర్తి కానున్నాయన్నారు.

వీటన్నిటిని గుర్తించి, సంక్షేమ పథకాలు ప్రభుత్వ పథకాలు తిరిగి రావాలంటే తెలుగు దేశం పార్టీన గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

# ఇగ్నోలో అధ్యయన కేంద్ర సమన్వయకర్తల సమావేశం




విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 2018-2019 సంవత్సరానికి గానూ విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర పరిధిలోని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తల సమావేశం 28.03.2019, గురువారం నిర్వహించింది. ఇగ్నో ప్రాంతీయ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కోస్తాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి మరియు పశ్చిమ గోదావరి జిల్లాలనుండి ఇగ్నో అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా 2018-19 విద్యా సంవత్సరంలో జరిగిన అడ్మిషన్లు, కొత్తగా ప్రారంభమయిన వివిధ కోర్సుల వివరాలు, విద్యార్థులకు అందించాల్సిన సహాయ, సదుపాయాలపై విస్తృత చర్చ జరిగింది. సమావేశాన్ని ప్రారంభించిన విశాఖపట్నం ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డా. ఎస్. రాజారావు మాట్లాడుతూ దూరవిద్యా విధానంలో అధ్యయన కేంద్రాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని, విద్యార్థులకి, విశ్వవిద్యాలయానికి మధ్య ఈ అధ్యయన కేంద్రాలే అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని, అటు విద్యార్థుల ప్రగతికిగానీ, విశ్వవిద్యాలయ ప్రగతికిగానీ ఈ అధ్యయన కేంద్రాలే దోహదం చేస్తాయని అన్నారు. సహాయ ప్రాంతీయ సంచాలకుల్లు డా. గోనిపాటి ధర్మారావు విద్యార్థులకు అధ్యయన కేంద్రాల ద్వారా అందించాల్సిన వివిధ సహాయ కార్యక్రమాలతో పాటు, ఇగ్నో కోర్సులను మరింతగా ప్రాచుర్యంలోనికి తేవడానికి, నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇగ్నో కోర్సుల ద్వారా బాసటగా నిలబడడానికి అధ్యయన కేంద్రాలు అవలంబించాల్సిన పద్ధతులని వివరించారు. ఇగ్నో సహాయ రిజిస్ట్రారు ఏ. లక్ష్మీపతి రావు అధ్యయన కేంద్రాల అకౌంటింగ్ పద్ధతులను విశ్లేషించారు. ఈ కార్య క్రమంలో ఇగ్నో అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో పాటు ఇగ్నో సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీలోకి పలువురు చేరిక

రోలుగుంట : మండలంలోని బిబి.పట్నం గ్రామానికి చెందిన సుమారు 50 మంది వైకాపా మద్దతుదారులు యువకులు, మహిళలు, నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజు వీరందరికీ పార్టీ కండువాలు ధరింపజేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అధికారి తాతారావు, గండి సింహాద్రి, గుములూరు చంద్రమౌళి పాల్గొన్నారు.

# పవణ్ కళ్యాణ్ సభకు భారీ ఏర్పాట్లు

## సభా స్థలాన్ని పరిశీలిస్తున్న సుందరపు



యలమంచిలి : జనసేన అధినేత పవణ్ కళ్యాణ్ పర్యటన ఏప్రిల్ 2వ తేది ఖరారు కావడంతో రోడ్డు షోలో వచ్చే పవణ్ కళ్యాణ్‌తో యలమంచిలి పట్టణంలో ఒక్క భహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సభకు అనుమతి కోసం ముందుగానే సుందరపు విజయ్‌కుమార్ గురువారం నాడు స్థానిక సిఐ విజయ్‌నాధ్‌ని కలిసి అనుమతి కోరారు. అనంతరం సభా స్థలి దిమిలి రోడ్డు సెంటర్‌లో వేదిక ఏర్పాటుచేసేందుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొద్దపు శ్రీను, లవుడు లోవరాజు, అనసూరి కృష్ణ, సుందరపు చిట్టి, రాజు, కొఠారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ పరీక్షలు రద్దు చేయాలని ఆందోళన



నర్సీపట్నం : ఐటిఐ పరీక్షలు ఆన్‌లైన్ పరీక్షలు రద్దు చేయాలని నర్సీపట్నం భూషణ్ ఐటిఐ విద్యార్థులు గురువారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ముందుగా పెదబొడ్డేపల్లి ఐటిఐ కళాశాల నుంచి ర్యాలీగా నర్సీపట్నం ఆర్డీవో కార్యా లయం వద్దకు చేరుకొని అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్తులకులేని ఆన్‌లైన్ పరీక్షలను ఐటిఐ విద్యార్థులకు నిర్వహించడం తగదన్నారు. ఆన్‌లైన్ పరీక్షలపై తమకు ఎటువంటి అవగాహన లేనందున ఇబ్బందులు పడతామన్నారు. కావున పరీక్షలను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూషణ్ ఐటిఐ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ వార్డులో టీడీపీ ఇంటింటి ప్రచారం



యలమంచిలి : తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎంపీ ఆనంద్ కుమార్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ కుమార్‌లు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యలమంచిలి పట్టణంలో 8వ వార్డు అయిన జనాల వీధి, రంగా వారి వీధి, ఓరుగంటి వారి వీధిలో ఇంటింటి ప్రచారం, నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆనంద్ కుమార్, పంచకర్లను గెలిపించాలని అభ్యర్థిస్తూ, జిల్లా బీసి సంఘం ప్రధాన కార్యదర్శి మల్ల కొండబాబు, కౌన్సిలర్ మల్ల శైలజ, టీడీపీ నాయకులు ఆడారి శ్రీధర్, ఆడారి పూరి జగన్నాధ్, మల్ల కన్నారావు, ఆడారి శ్రీను, ఆడారి నాయుడు, ఎల్లప్ప సత్తిబాబు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిత కేంద్రానికి ఎల్‌ఈడి టీవీ వితరణ

రావికమతం : రావికమతం భవిత కేంద్రానికి ఎల్‌ఈడి టీవీ వితరణ చేశ్యారు. చోడవరంకు చెందిన బి.గంగునాయుడు ఎల్‌ఈడి టీవీ వితరణగా అందించారు. గంగునాయుడు కుమార్తె ఆశ్రిత జన్మదినం సందర్భంగా రూ.10వేలు విలువైన టీవీ అందించారు. రావికమతం భవిత సెంటర్‌లో 48 మంది దివ్యాంగ పిల్లలున్నారు. ఇప్పటికే 20 మంది వరకూ దాతలు రూ.లక్షలు విలువైన పరికరాలను ఈ కేంద్రానికి సహాయ సహకారాలుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కె.అప్పారావు, ఐఈఆర్టి టీచర్లు మహాలక్ష్మినాయుడు, జగన్నాధనాయుడు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# విశాఖ అభివృద్ధికి మరింత కృషిచేస్తా

జరుగుతుందని రాష్ట్ర ఐటీ శాఖా ఆపద్దర్మ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం హోటల్ దసపల్లాలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన సదస్సుకు నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పారిశ్రామిక వేత్తలతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రం ముఖ్యంగా పారిశ్రామికంగా గణనీయ అభివృద్ధి సాధించిందని, దీని వల్ల ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు వీటికి సంబంధించిన అనేక అనుబంధ పరిశ్రమలు వచ్చాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన పరిశ్రమలకు విద్యుత్ సమస్య ఉందని.. దీని వల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోనాల్సి వస్తుందని కొందరు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు లోకేష్ దృష్టికి తీసుకురాగా ఇటువంటి సమస్య ఉందని ఇప్పటి వరకూ నాదృష్టికి రాలేదన్నారు. మరలా అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొంత మంది భూముల కోసమే పరిశ్రమలు పెడుతున్నారని గాజువాక ఐలా చైర్మన్ ఎన్ శేషగిరిరావు లోకేష్ దృష్టికి తీసుకురాగా అటువంటి వారికి భూములు కేటాయించలేదని తమ ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు భూములు కేటాయింపు విషయంలో ఎంతో పారదర్శకంగా వ్యవహరించామన్నారు. పరిశ్రమల ఏర్పాటులో బ్యాంకులు సహకరించడం లేదని దీని వల్ల తాము అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని దీనిపై దృష్టి సారించాలని ఆయన దృష్టికి తేగా ఎన్నికల కోడ్ ఉన్నందున తాను ఇప్పుడు హామీ ఇవ్వనప్పటికీ తాము మళ్లీ అధికారంలోకి వస్తామని, వచ్చిన వెంటనే పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్న చిన్నపాటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని ఆయన పారిశ్రామిక వేత్తలకు హామీ ఇచ్చారు. జిల్లాకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.

అనంతరం విశాఖ తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని ముఖ్యంగా విశాఖ పారిశ్రామికంగా అభివృద్ధి సాధించిందన్నారు. తనను ఎంపీగా నగర వాసులు ఎన్నుకుంటే పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏ ప్రాంతమైనా పారిశ్రామికంగా అభివృద్ధి సాధించినపుడే ఆప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థికంగా ఎదుగుతారన్నారు.

ఈ సదస్సులో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సాంబశివరావుతో పాటు జిల్లాకు చెందిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధికారంలోకి ఖచ్చితంగా వస్తాం

ముందు వరకూ చంద్రబాబు రూ.వెయ్యి మాత్రమే పింఛను ఇచ్చారు. వైకాపా హామీని కాపీ కొట్టి ఈ పింఛను మొత్తాన్ని రూ.2 వేలు చేశారు. ఎన్నికలు రాకపోయి ఉంటే ఈ పింఛనును రూ.2 వేలు చేసేవారా? వృద్ధులంతా ఈ విషయాన్ని గుర్తించాలి. అని విమర్శించారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు

నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. అంతకుముందు నరసమ్మ అనే వృద్ధురాలితో ముచ్చటించారు. ఆమెను చూసిన తర్వాత ఐదేళ్ల కష్టాన్ని ఐదు నిమిషాల్లో మరిచిపోయానని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారిలో ఆనందాన్ని చూసేందుకే రూ.200 ఉన్న పింఛనును రూ.2వేలు చేశానని చెప్పుకొచ్చారు. వృద్ధాప్య పింఛనును రూ.3వేలకు పెంచుతానని మరోసారి హామీ ఇచ్చారు.

పేదలకు అనునిత్యం సాయం చేస్తా..

రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. వలసలు పోకుండా చేసే బాధ్యత నాది. బుక్కపట్నం చెరువుకు నీళ్లు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది. పట్టిసీమను అడ్డుకోవాలని కొందరు కుట్రలు పన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా పట్టిసీమ పూర్తిచేశాం. నదుల అనుసంధానం చేసి అనంతపురం చరిత్ర పూర్తిగా మారుస్తా. డ్వాక్రా సంఘాల మహిళలకు పసుపు-కుంకుమ కింద భవిష్యత్‌లో అనునిత్యం సాయం చేస్తా. పెళ్లి కానుక ద్వారా రూ.లక్ష ఇచ్చి ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు.

గుండె పోటు వస్తే తల పగులుతుందా?

వివేకాను హత్య చేసి దాచిపెట్టాలని చూశారు. గుండెపోటుతో చనిపోయారని ప్రచారం చేశారు. ఎవరికైనా గుండె పోటు వస్తే తల పగులుతుందా? రక్తం వస్తుందా? సాయంత్రానికి ఓ లేఖ బయటపెట్టారు. ఈ విషయంలో కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారు. చిన్నాన్న హత్య కేసు బయటపడితే వీరి బండారం బయటపడుతుందని భయపడుతున్నారు. అందుకే వివేకా భార్య, కూతురితో నాటకాలు ఆడిస్తున్నారు. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టం అని చంద్రబాబు హెచ్చరించారు. సంపద సృష్టించి రాష్ట్ర బంగారు భవిష్యత్‌కు పాటుపడతానని పునరుద్ఘాటించారు. ప్రపంచంలోనే ఐదు ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతానని చెప్పారు.

## వైసిపి అంటే టిడిపికి భయం

వ్యవసాయం చేసేందుకు తోడ్పడతానని పవన్ హామీ ఇచ్చారు. తాను దిగువ మధ్యతరగతి చెందిన వ్యక్తినని.. ఓ కానిస్టేబుల్ కుమారుడినన్నారు. ఎలాంటి పదవీ లేకుండా పదేళ్లు పని చేశా. తక్కువ భూమిలో ఎక్కువ పంట పండించే ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ తరహాలో పంటలు పండిస్తాం. గాలిలో ఉండే తేమను ఆధారంగా చేసుకొని సాంకేతికతతో అద్భుతంగా పంటలు పండించవచ్చు. యువ పారిశ్రామిక వేత్తల కోసం వారికి అవకాశాలు అందించేందుకు బ్యాంకు ఏర్పాటు చేస్తాం. హ్యాండ్లూమ్ జోన్‌లో అతి తక్కువ వడ్డీకి రుణాలిచ్చి చేనేత కార్మికులకు అండగా ఉంటాం. ఇళ్లు లేని చేనేత కార్మికులకు ఇల్లు కట్టిస్తాం. చేనేత ముడి సరకుపై 50 శాతం సబ్సిడీ అందిస్తాం. మగ్గాలు లేని వారికి మగ్గాలు అందిస్తాం అని పవన్ హామీ ఇచ్చారు.

# 24 మంది అభ్యర్థుల నామపత్రాల ఉపసంహరణ

## ఎన్నికల బరిలో నిలిచిన 34 మంది ఎం.పి.అభ్యర్థులు
## 176 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు
## జిల్లాలో మొత్తం ఓటర్లు: 35,78,458
## అత్యధిక ఓటర్లు ఉన్న నియోజక వర్గం :గాజువాక
## అత్యల్ప ఓటర్లు ఉన్న నియోజక వర్గం: మాడుగుల
## కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్



విశాఖపట్నం, మార్చి 28: వచ్చే నెల 11న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 34 మంది ఎం.పి. అభ్యర్థులు, 176 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీలో నిలచినట్లు కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ తెలిపారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ నామపత్రాల ఉపసంహరణ నేటితో ముగిసిందని, మొత్తం 24 మంది అభ్యర్థులు తమ నామపత్రాలను ఉపసంహరించుకున్నారన్నారు. జిల్లాలోని మూడు పార్లమెంట్ నియోజకర్గాల్లో మొత్తం 34 మంది అభ్యర్థులు పోటీలో నిలవగా, వారిలో 10 మంది అరుకు, 14 మంది విశాఖ మరియు 10 మంది అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో పోటీలోనున్నారన్నారు. అదే విధంగా జిల్లాలోని 15 శాసన సభా నియోజక వర్గాల్లో మొత్తం 176 మంది అభ్యర్థులు పోటీలో నున్నారన్నారు. వీరిలో 10 మంది భీమిలి, 15 మంది విశాఖ తూర్పు, 14 మంది విశాఖ దక్షిణం, 16 మంది విశాఖ ఉత్తరం, 12 మంది విశాఖ పశ్చిమం, 12 మంది గాజువాక, 9 మంది చోడవరం, 11 మంది మాడుగుల, 11 మంది అరుకువేలీ, 14 మంది పాడేరు, 12 మంది అనకాపల్లి, 11 మంది పెందుర్తి, 12 మంది ఎలమంచలి, 9 మంది పాయకరావు పేట మరియు 8 మంది నర్సీపట్నం శాసన సభా నియోజక వర్గాల్లో పోటీల్లో నిలిచారన్నారు.

జిల్లాలో మొత్తం 35,78,458 ఓటర్లు ఉన్నారని, వారిలో అత్యధికంగా3,09,326 మంది ఓటర్లు గాజువాక నియోజక వర్గంలోను, అత్యల్పంగా 1,85,791 మంది ఓటర్లు మాడుగుల నియోజక వర్గంలోను ఉన్నట్లు ఆయన తెలిపారు. జనవరి 11 నుండి నేటి వరకూ 3.50 లక్షల ఓటర్ల అదనంగా నమోదయ్యారని, ఫలితంగా మరో 70 అనుబంధ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు.

జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. 18 మంది అసిస్టెంట్ ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్లను, 53 ఫ్లేయింగ్ స్క్వాడ్లను, 5 స్టాటిక్ సర్వలెన్సు టీమ్లను, 46 ఎం.సి.సి. టీమ్లను, 36 వీడియో సర్వలెన్సు టీమ్లను, 18 వీడియో వ్యూయింగ్ టీమ్లను, 18 ఎక్కౌంటింగ్ టీమ్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# మంచి అభ్యర్థులకే ఓటు వేయండి

## తోట రాజీవ్ పిలుపు



డాబాగార్డెన్స్: వచ్చే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ మంచి అభ్యర్థులకే ఓటు వేసి భావి తరాల భవిష్యత్తుకు నాంది పలకాలని అనగారిన వర్గాల ఐక్య వేదిక కన్వీనర్, విశాఖ నవ నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ కాపు నాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్ పిలుపునిచ్చారు. గురువారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాజకీయ పార్టీలు మంచి అభ్యర్థులకు సీట్లు ఇవ్వకుండా కేవలం ధనమే ప్రాతిపదికగా ఎమ్మెల్యే, ఎంపీ సీట్లను ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. విశాఖలో వలస పక్షులు పోటీ చేయడంపై ఆయన మండిపడ్డారు. మంచి వ్యక్తులు అయితే ఎవరైనా పర్వాలేదు

కానీ నేరచరిత్ర అవినీతి పరులను మాత్రం విశాఖ ప్రజలు సహించరని ఈ సందర్భంగా రాజీవ్ తెలిపారు. అనగారిన వర్గాల ఐక్యవేదిక నాయకుడు బొడ్డు కళ్యాణ రావు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రజలందరూ నీతి నిజాయితీతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బు, మద్యం ఇతర వస్తువుల ప్రలోభాలకు లొంగకుండా చక్కటి వ్యక్తిని ఈ ఎన్నికలలో ఎన్నుకోవాలి అంటూ ప్రజలను కోరారు.

కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా మంచి వ్యక్తులకే ప్రజలు పట్టం కట్టాలని కళ్యాణ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బెనర్జీ, తోట రవికుమార్, ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వాసుపల్లితోనే దక్షిణాభివృద్ధి సాధ్యం

## టీడీపీ నాయకురాలు గనగళ్ల సత్యవతి



డాబాగార్డెన్స్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి కేవలం వాసుపల్లి గణేష్ కుమార్ వల్లే సాధ్యమని కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టీ, టిడిపి మహిళా నగర ఉపాధ్యక్షురాలు, రేణుక ఎల్లమ్మ ఆలయం ఉపాధ్యక్షురాలు గనగళ్ల సత్యవతి పేర్కొన్నారు. సత్యవతి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యేగా వాసుపల్లి మరలా గెలవాలంటూ దక్షిణ నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గనగళ్ల సత్య మాట్లాడుతూ తమ నాయకుడు వాసుపల్లి గణేషుకుమార్ దక్షిణంలో మహిళలందరికీ పెద్దన్నగా అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు, అన్ని వర్గాలను కలుపుకుని వెళ్ళటంలో వాసుపల్లి ప్రధముడని ఆమె కొనియాడారు. ఎమ్మెల్యేగా వాసుపల్లి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం అని ఆమె జోస్యం పలికారు. ఎల్లప్పుడు వాసుపల్లి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా గనగళ్ల సత్య పేర్కొన్నారు. తమ నాయకుడు వాసుపల్లికి ఏ పదవి ఇచ్చినా తామందరికీ వచ్చినట్లే అని ఆనందాన్ని వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొని జై వాసుపల్లి అంటూ నినాదాలు చేశారు.

# శోభారాణికి గీతం పి.హెచ్.డి.అవార్డు



సాగర్‌నగర్: ఉత్పాదక రంగ సంస్థలలో ఐటి అధారిత శిక్షణ కార్యక్రమాల ప్రభావంపై పి. శోభా రాణికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పి.హెచ్.డి. అవార్డును ప్రకటించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సినియర్ ప్రొఫెసర్ జి.రాఘవయ్య పర్యవేక్షణలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను కేస్‌స్టడీగా తీసుకుని శోభారాణి తన పరశోధన జరిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై సంస్థలో సిబ్బందికి ఏవిధమైన శిక్షణ అందించాలో డాక్టర్ శోభారాణి తన పరిశోధనలో సూచించారు.

# ఈరోజు జనసేన రోడ్ షో

భీమునిపట్నం : స్థానిక గంటస్తంభం వద్ద వున్న భీమిలి ప్రెస్ క్లబ్ లో జేడీ ఫౌండేషన్ సభ్యులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు పోతిన వెంకట రామారావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం అనగా ఈ రోజు సాయంత్రం 4 గంటలకు విశాఖపట్నం జనసేన పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణ మరియు అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల సందీప్ తో కలసి రోడ్ షో లో పాల్గొంటారని ఈ రోడ్ షో చిట్టివలస లో ప్రారంభించి భీమిలీ వరకు వస్తారని అనంతరం భీమిలి గంటస్తంభం వద్ద ప్రజలనుద్దేశించి ప్రధాన సమస్య దివిస్ కంపెనీ నుండి వెలువడే కాలుష్యం గురించి భీమిలీని టూరిజం వైపు అభివృద్ధి పరచడానికి తీసుకోవలసిన చర్యలు గూర్చి జెడి మాట్లాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు ఎం వినోద్ కుమార్, ఏ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## భీమిలి లో ప్రెస్ క్లబ్ ప్రారంభం

భీమునిపట్నం : భీమిలి లో గంటస్థభం దగ్గర నూతన ప్రెస్ క్లబ్ లక్ష్మివారం నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభమయినది. ఈ ప్రెస్ క్లబ్ ను సినియర్ విలేఖరులు ప్రారంభించారు. అద్యక్షులు గా కిలారి మోహనరావు,కార్యదర్శి గా మొకర శ్రీనివాసరావు,కోశాధికారిగా అడిదం సుందర కామేశ్వరరావు(కిషోర్)ఎన్నికయ్యారు.ఇందులో భీమిలి తగరపు వలస ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ విలేఖ రులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో జీవీఎంసీ ఏ.ఈ మృతి



- మృతుడి కారులో సుసైడ్ నోట్ లభ్యం
- ముఖంపై గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతి
- కేసు నమోదు చేసిన కంచరపాలెం పోలీసులు

కంచరపాలెం: జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో విదులు నిర్వహిస్తున్న ఎ .ఈ సనపల నగేష్ (50) జీవీఎంసీ 39 వ వార్డు పరిది మురళీనగర్ వార్డు కార్యలయం సమీపంలో అనుమాన స్పంద స్థితిలో మృతి చెందారు . ఈమేరకు గురువారం ఉదయం జీవీఎంసీ 39 వ కార్యాలయం సమీపంలో అతడి మృతదేహన్ని గుర్తించిన స్థానికులు అతడి కుటుంబ సభ్యులకు , కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించారు. ఈమేరకు కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.

మాధవధార ప్రాంతంలో నివాసముంటున్న సనపల నగేష్ (50) జీవీఎంసీ ప్రధాన కార్యలయం లో విదులు నిర్వహిస్తున్నారు. గతంలో గొపాలపట్నం 67 ,68వ వార్డులో వర్క్స ఎ .ఈ గా విదులు నిర్వహించిన ఇతడిపై 2016 స్వచ్ఛ బారత్ కార్యక్రమంలో బాగంగా ముడు మరుగు దొడ్ల నిర్మాణానికి సంబంధించి మరుగు దొడ్లనిర్మాణాలు చేపట్టకుండా నిర్మాణాలు చేపట్టినట్లు ముగ్గురు డేటా ఆపరేటర్ల సహకారంతో బిల్లు పొందారని ఆరోపిస్తూ అప్పట్లో జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ సైబర్ క్రైం పోలిసులకు పిర్యాదు చేశారు . దింతో విచారణ చేపట్టిన పోలీస్ లు ఎఫ్ .ఐ .ఆర్ నమోదు చేసారు . ఈక్రమంలో మృతుడి ఇంటి వద్ద ఉన్న కారులో పోలీస్‌లకు సుసైడ్ నోట్ లభ్యమైంది . 2016 స్వచ్ఛ బారత్ కార్యక్రమంలో బాగంగా ముడు మరుగు దొడ్ల నిర్మాణానికి సంబంధించి . ముగ్గురు ప్రయివేటు డేటా ఆపరేటర్లను తనకు సహాయంగా నియమించారని వారు తన మెయిల్ ఐ .డి పాస్వర్డ్ తో పాటుగా ఐ .డి తస్కరించి బిల్ పొందరని అయితే అందులో సందీప్ అనే వ్యక్తిని విచారించకుండా తనపై కేసు నమోదు చేసిన ఎస్ .నల్లి రవికుమార్ తనకు వేధింపులకు గురి చేస్తున్నాడని దింతో నిత్యం తీవ్ర మనోవేదనకు గురవుతున్నానని మృతుడు సుసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు . విషయం తెలుసుకున్న క్లూస్ టీం ఘటనా స్థలంలో లభ్యమైన కూల్ డ్రింక్ , ప్లాస్టిక్ గ్లాస్‌ను సేకరించారు . అనంతరం కేసు నమోదు చేసిన కంచరపాలెం పోలీస్ లు మృత దేహాన్ని శవపరీక్ష నిమిత్తం కేజీ .హెచ్ కు తరలించారు . కాగా మృతునికి బార్య లక్ష్మీ గృహిణి , బెంగళూరులో ఒక సాఫ్ట్ వేర్ సంస్థలో విదులు నిర్వహిస్తున్న కుమార్తె కెజా , ఇంజనీరింగ్ చదువుతున్న కుమారుడు కిరణ్ కుమార్ ఉన్నారు .

# ఉత్తర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం



డాబాగార్డెన్స్: విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యేగా తమను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామంటూ ఎమ్మెల్యే అభ్యర్థులు వై ఎస్ ఆర్ సి పి, కే. కే. రాజు, బిజెపి విష్ణు కుమార్ రాజు, కాంగ్రెస్ గంప గోవర్ధన్, జనసేన పసుపులేటి ఉషాకిరణ్‌లు పేర్కొన్నారు. గురువారం విజె ఎఫ్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక హోదా తీసుకురావడానికి శక్తివంచన లేకుండా తాము కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి అక్రమాలు లేకుండా నీతి నిజాయితీతో పాలన ఉండేటట్లు చేస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి జె ఎఫ్ సభ్యులు గంట్ల శీను బాబు, దుర్గారావు, నాగరాజు పట్నాయక్, ఎం ఎస్ ఆర్ ప్రసాద్, ఈశ్వరరావు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో టిడిపి ప్రచారం



భీమునిపట్నం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నారని, అందుకే ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని భీమిలి టీడీపీ అభ్యర్థి సబ్బం హరి అన్నారు. ఈ రోజు భీమిలి డివిజన్ 15,16 మరియు 17వ వార్డులలో తెలుగు దేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేశారు. తాను స్థానికంగా ఉంటానని అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని సబ్బం హరి అన్నారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి తనను, పార్లమెంట్ అభ్యర్థి గా భరత్ ను గెలిపించాలని ప్రజలని కోరారు.17 వ వార్డ్ లో ఉన్న హౌసింగ్ సమస్యని గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ ఇంటికి వెళ్ళినా మహిళలు చాలా ఆదరణ చూపిస్తున్నారని అదేవిధంగా సంక్షేమ పథకాల పట్ల ప్రజలందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీమంత్రి అప్పలనరసింహారాజు, మాజీ శాసనసభ్యులు కర్రి సీతారాం, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, గాడు అప్పల నాయుడు, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసిన ఉపాధ్యాయులకు పాదాభివందనాలు

## - ఆడారి కిషోర్ కుమార్



డాబా గార్డెన్స్: ఇటీవల ముగిసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తనకు 2,7 05 ఓట్లు వేసిన ఉపాధ్యాయులకు పాదాభివందనాలను ఆడారి కిశోర్ కుమార్ తెలిపారు. గురువారం వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సిపిఎస్ ,లాంగ్వేజ్ పండిట్, కాంట్రాక్టు లెక్చరర్స్ తదితర సమస్యలపై ఎన్నో ఉద్యమాలను చేశానని తెలిపారు. తనను ఓడించడం ద్వారా ఉద్యమం ఓడిపోయిందని కొందరు కారణమయ్యారని కిషోర్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, సమైక్యాంధ్ర, ప్రత్యేక హోదా, ప్రజా ఉద్యమాల్లో పాల్గొని తన సామాజిక స్పృహను తెలిపానన్నారు. తనపై అవాస్తవాలను ప్రచారం చేసి తన ఓటమికి పేర్కొన్నారు. తన మేనిఫెస్టోను వంద రూపాయల స్టాంప్ పేపర్ పై పొందుపరిచి ఇవ్వడం జరిగింద న్నారు. మునుముందు ఉద్యమస్ఫూర్తితో ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఈ సమావేశంలో ఉప్పాడ చలపతి, లేపాక్షి ,పిండి భాస్కర్, భాను తదితరులు పాల్గొన్నారు.

# గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ఎమ్.టెక్), ఎమ్ఆర్క్ ,ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సులకు అఖిల భారత స్థాయిలో గ్యాట్-2019 ప్రవేశ పరీక్షను దేశంలోని 50 పట్టణాలలో నిర్వహిస్తున్నారు. ఏప్రియల్ 10వ తేది నుంచి 22 వ తేదీ వరకు గీతం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు.గీతం వెబ్‌సైట్ ꞩww.gitam.edu ద్వారా కూడా ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకోవచ్చు.పూర్తి చేసిన ధరఖాస్తులను 2019 వ సంవత్సరం మార్చి 30వ తేది లోగా అందజేయవలసి ఉంటుంది.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ లో ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్, ఆపరేషన్స్ & సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంబిఎ (హెచ్ఆర్) కోర్సుకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2019 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు గీతం వెబ్‌సైట్ www.gitam.edu/gim ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2019 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2019) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి. గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎమ్‌బిఎ గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలటిక్స్ కోర్సులలో ప్రవేశానికి గాను జిఎస్ఐబి ఎంట్రన్స్ టెస్ట్ (జెట్) నిర్వహిస్తున్నారు. దీనికి ఆన్‌లైన్‌లో www.gsib.org ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# జనసేనతోనే అభివృద్ధి సాధ్యం

***- యువతకు ఉద్యోగాలకల్పనే లక్ష్యం - స్థానికులకు ప్రాధాన్యత***

***- కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య***



మధురవాడ; జనసేనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల సందీప్ అన్నారు. బుధవారం రాత్రి మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి పీఎంపాలెం లో 4 , 5 ,వార్డుల పార్టీ కార్యాలయాన్ని సంతోష్ బరాటం, సంతోష్ నాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో దొంగలు పడ్డారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు, భీమిలి ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు, ఐటీ సెజ్ ల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించేవిధంగా కృషిచేస్తామన్నారు, అలాగే గతకొనేళ్ళుగా మూతపడ్డ జూటమిల్లుని తెరిపిస్తామని హామీ ఇచ్చారు, ఇటీవల చిప్పాడ ఎన్నికల ప్రచారానికి వెలితే వైసీపీ కి చెందిన కొందమంది తనపై దాడికి యత్నించారని ఇప్పుడే రౌడీ రాజకీయాలను ప్రదర్శిస్తున్నారని అన్నారు, రానున్న ఎన్నికలలో గ్లాస్ గుర్తు పై వోట్ వేసి భీమిలి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లక్ష్మీనా రాయణను గెలిపించాలని కోరారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం.**ఆర్‌పివైపి/పిఐ/18-19/269**

1. ఎన్‌డి(వి) వద్ద వెకార్స్ విభాగము కొరకు 03 నెం.లు ఆన్‌లైను 10 కెవిఎ యుపిఎస్ సమకూర్పు కొరకు ఇ-ప్రొక్యూర్ మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరడమైనది.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 21,700/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 06 ఏప్రిల్ 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0253/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**



**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం.**ఆర్‌పివైపి/పిఐ/18-19/272**

1. ఎన్‌డి(వి) వద్ద వెకార్స్ విభాగము కొరకు 03 నెం.లు ఆన్‌లైను 30 కెవిఎ యుపిఎస్ సమకూర్పు కొరకు ఇ-ప్రొక్యూర్ మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరడమైనది.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 54,900/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 30 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0254/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**



**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816329, 6371 ఫ్యాక్స్: 0891 2511140)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఎంఎస్ఐటి/0623/ఎఎంసి/ఇఆర్‌పి/ఆర్-టిఇ/12/2018-19**

1. ఇఆర్‌పి అప్లికేషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహణ, దెబ్బతిన్న వాటి అంచనాలను తీసుకునేందుకు అప్లికేషన్స్ హార్డెనింగ్ మరియు ఎన్‌డి(వి)పై నడుస్తున్న అన్ని అప్లికేషన్స్‌కు అవసరమగు మాన్యువల్స్ తయారీ సేవలను అద్దె కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 80,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 09 ఏప్రిల్ 19/1100 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్ఐటి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 03 మే 19 (1800 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0255/1819** **డిజిఎమ్ (ఎమ్ఎస్)**

# విజయభాను
## సంపాదకీయం

### చట్టం చిక్కుల్లో విద్యార్థులు

గంపెడు ఆశలతో అమెరికాకు వెళ్ళిన వందలాది మంది మన దేశ విద్యార్థులు చట్టం చిక్కుల్లో చిక్కుకొని విలవిలలాడటం విషాదకరం. చట్టాన్ని అతిక్రమించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థుల్లో తెలంగాణ వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. చదువుకోవడానికి మాత్రమే అనుమతి పొందిన విద్యార్థులు, చదువు ముగిసిన తర్వాత స్వదేశం వెళ్ళకుండా, బోగస్ విద్యాసంస్థల్లో చేరి చట్టవిరుద్ధంగా కొనసాగుతున్నారనేది అమెరికా అధికారుల ఆరోపణ. ఈవిధంగా అక్రమంగా ఉంటున్నవారిని వల పన్ని పట్టుకోవడానికి అక్కడి అధికారులే ఒక బోగస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి, అందులో చేరినవారిని, చేర్పించినవారిని అరెస్టు చేస్తున్నారు. భారతీయ విద్యార్థుల ఫీజుల రూపంలో అమెరికాకు ఏటా ఆరు వందల కోట్ల డాలర్ల మేర ఆదాయం లభిస్తున్నది. అమెరికాకు భారత దేశంతో సౌహార్ద్ర సంబంధాలున్నాయి. భారతీయులు అమెరికా ఆర్థి క వ్యవస్థ బలోపేతానికి ఎంతో సేవలు అందించారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు కూడా విద్రోహులో, ఉగ్రవాదులో కారు. పొట్ట పోసుకోవడానికి వచ్చిన విద్యార్థులపై మానవీయంగా వ్యవహరించడం అమెరికా బాధ్యత. అమెరికాలో బోగస్ విశ్వవిద్యాలయాలున్న మాట నిజం. అటువంటివాటిలో కొందరు విదేశీ విద్యార్థులు చేరుతున్నదీ నిజమే. ఈ అక్రమ పోకడల ను మార్గాలను అరికట్టాలంటే, అమెరికా అధికారులు చేయాల్సింది ప్రమాణాలు లేని విశ్వవిద్యాలయాలను అరికట్టడం. నిబంధనలను కఠినంగా అమలుచేయడం. కానీ బోగస్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి విద్యార్థులను ప్రలోభపెట్టి, శిక్షించడం ఎంతవరకు నైతికమనే ప్రశ్న తలెత్తుతున్నది. అమెరికాలో చట్టానికి చిక్కిన విద్యార్థులు తప్పు తెలిసి చేసినా ఏ పరిస్థితుల్లో చేశారనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలె. సాధారణంగా అమెరికాకు భారతీయ విద్యార్థులు రుణం తీసుకొని వెళ్తారు. రెండేండ్ల చదువు తర్వాత ఉద్యోగానికి అనుమతి లభిస్తుందో లేదో తెలువదు. తీరా ఉపాధి వీసా లభించకపోతే మరో రెండేండ్ల కోర్సులో చేరి అక్కడే కొనసాగుతారు. ఫీజుల కోసం, బతుకడానికి కష్టాలు మొదలవుతాయి. ఇవన్నీ తమను ప్రేమతో పెంచిన తల్లిదండ్రుల కు కూడా చెప్పుకోలేని దయనీయస్థితి వారిది. కళాశాలలో చేరిన మొదటిరోజు నుంచే ఐచ్ఛిక ఆచరణాత్మక శిక్షణ (ఓపీటీ) లభించిందీ అంటే ఆ విశ్వవిద్యాలయంపై అనుమానం రావలిసిందే. కానీ అటువంటి విద్యాసంస్థ దొరుకడమే మహాభాగ్యంగా విద్యార్థులు భావిస్తారు. అక్కడి పరిస్థితిపై అందరికి పూర్తి అవగాహన ఉండదు. పల్లె నుంచి పట్నం పోయినా, అమెరికా తదితర దేశాలకు వెళ్ళినా వలసపోయిన వారి ఆలోచనాధోరణిపై తమకన్నా ముందువచ్చిన వారి అనుభవాల ప్రభావం ఉంటుంది. అమెరికా పాలకు లు తమకు చౌకగా శ్రమజీవులు కావాలనుకున్నప్పుడు, చట్ట విరుద్ధంగా ఉంటున్న వారిపట్ల, చదువుతూ ఉద్యోగాలు చేస్తున్న వారిపట్ల చూసీ చూడనట్టు వ్యవహరించారు. ఈ అనుభవాలె ఇక్కడినుంచి అనేకమంది యువతీ యువకులు అప్పుచేసి అమెరికా వెళ్ళడానికి ప్రేరణగా మారాయి. కానీ అమెరికా పాలకులు తమ అవసరం తీరిన తర్వాత నిబంధనలను కఠినంగా అమలుచేస్తున్నారు. ఈ విధానపరమైన మార్పు విద్యార్థుల నెత్తిపై పిడుగుపాటుగా మారింది. తల్లిదండ్రులు ఎంతో ప్రయాసపడి అమెరికాకు పంపిస్తే, ఉత్త చేతులతో తిరిగిరావడం విద్యార్థులకు బాధగానే ఉంటుంది. కానీ మెడపట్టి గెంటుతున్నప్పుడు, గౌరవంగా తిరిగివచ్చి స్వదేశంలో కానీ మరో దేశంలో కానీ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడమే ఉత్తమమైన మార్గమని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. అమెరికాలో దిక్కుతోచకుండా ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి టీఆర్ఎస్ అనుబంధ విభాగం, కొన్ని ప్రవాస సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమైన ది. తెలంగాణ సమాజం కూడా వచ్చే విద్యార్థులకు నైతిక మద్దతు ఇవ్వాలె. తప్పయినా ఒప్పయి నా అమెరికా ప్రభుత్వం తన అవసరాలకు తగినట్టు తన విధానాలను అమలుచేస్తున్నది. కానీ మనం చేయవలసిందేమిటనేది కూడా ఆలోచించాలె. భారత ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులను ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి తన శక్తిమేర కృషిచేయాలె. ఈ సమస్యను ఇక్కడి తో వదిలేయకూడదు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ సమాజం ఈ పరిస్థితులపై మరింత విస్తృత చర్చ జరుపాలె. ఒకప్పుడు వైద్యులు, ఆ తర్వాత ఇంజినీర్లు - ఇంకా భిన్నరకాల ఉన్నత విద్యావంతులను అమెరికా అవసరాలకు తగినట్టు తయారుచేయడం తప్ప మనకు గత్యంతరం లేదా అనేది నిపుణులు ఆలోచించాలె. యువతకు ఇతర దేశాలకు వెళ్ళవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి?

## బిజెపికి రాజీనామా....టీడీపీలో చేరిక



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ ను ప్రగతి పథంలో నడిపే శక్తి ముఖ్యమంత్రి బాబు నాయుడు కె ఉన్నదని విశాఖ ఉత్తర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని జీవీఎంసీ 11, 13, 32, 37, వార్డులకు చెందిన బిజెపి,వైసిపి, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన నేతలు , మహిళా నేతలు, కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో జాయిన్ అయ్యారు. 11వ వార్డు కు చెప్పిన బిజెపి నగర ఉపాధ్యక్షురాలు పల్ల రుక్కు బాయి ఆధ్వర్యంలో 400 మంది, 32 వ వార్డు కు చెందిన మురళి ఆధ్వర్యంలో వందమంది, 13వ వార్డు కు చెందిన రాజేష్ ఆధ్వర్యంలో వందమంది, 37వ వార్డు జై భారత్ నగర్ కు చెందిన కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు సూరిబాబు ఆధ్వర్యంలో 80 మంది కి నరసింహ నగర్ లోని తెలుగుదేశం పార్టీ ఉత్తర నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో వారికి,మంత్రి గంటా శ్రీనివాసరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన రుక్కుబాయ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో జాయిన్ కావడం ఎంతో సంతోషం గా ఉందని అన్నారు నీతి నిజాయితీలు గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు తనతో పాటు బిజెపి మహిళా కమిటీ మొత్తం బిజెపికి రాజీనామా చేసిందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావలసిన అవసరం ఎంతో ఉందని, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధిగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ 17 వేల కోట్ల లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు తన అనుభవంతో అభివృద్ధి బాట పట్టించారని తెలిపారు. టిడిపి హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలులో తారస్థాయికి చేరాయి అన్నారు. కాంగ్రెస్ హయాంలో మూడు రకాల పెన్షన్లను 13 రకాల కు పెంచిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. 45 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని, జగన్ కు కేవలం జైల్లో అనుభవమే ఉన్నదని జగన్ను ఎద్దేవా చేశారు.

ఉత్తర నియోజకవర్గం లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థిని, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత భరణి కాన రామారావు, మాజీ కార్పొరేటర్ రాజు, పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథం, పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## వార్డుల్లో వైఎస్ఆర్సీపీ కార్యాలయాలు ప్రారంభోత్సవాలు చేస్తున్న మళ్ల విజయ్ ప్రసాద్



ములగాడ: జీవీఎంసీ 48వ పరిధిలోగల మల్కాపురం జనతా కాలనీలో వద్ద వై ఎస్ ఆర్ సిపి నూతన కార్యాలయాన్ని వార్డు అధ్యక్షులు జి వి ఎస్ ఎన్ రాజు ఆధ్వర్యంలో మరియు ఇంద్ర కాలనీ జిల్లా ప్రధాన కార్యదర్శి శరగడం పత్ని రావు ఆడారి హరీష్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వై ఎస్ ఆర్ సి పి నగర అధ్యక్షులు డాక్టర్ మళ్ల విజయప్రసాద్ పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి పార్టీని విజయం లోకి తీసుకు రావాలని ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ అవినీతి పాలనకి సరైన బుద్ధి చెబుతారని రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రతి ఒక్కరికి నవరత్నాలు అందే విధంగా ఆయన కృషి చేస్తున్నారని నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మీరు దృష్టిలో పెట్టుకుని మీ కుటుంబంలో ఒక మనిషిగా గుర్తుపెట్టుకుని పశ్చిమ నియోజకవర్గంలో నేను ఎమ్ ఎల్ ఏ గా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించాలని ఆయన కోరారు అనంతరం 46 వార్డు ఎదుటి వాని పాలెం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలను ప్రజలకు వివరించి వీధివీధిలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పిల్లా కన్నబాబు పిలక పిలక రామ్మోహన్ రెడ్డి తోనంగి వెంకటరమణి మళ్ల ధనలత కొల్లి నూక రెడ్డి ధర్మ అప్పారావు స్టేట్ ఎడ్యుకేట్ నెంబర్ అంగ రాంప్రసాద్ 47 వార్డు అధ్యక్షులు పుర్రి సురేష్ యాదవ్ కోరాడ రవి సుందర్ రావు కృష్ణ వై ఎస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంటాకు విశాఖ అర్బన్
# కాపు సంఘం మద్దతు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంటా శ్రీనివాసరావు కి రాష్ట్రంలోనే అతిపెద్ద మెజారిటీ వచ్చేందుకు కృషి చేస్తామని విశాఖ కాపు సంఘం హామీ ఇచ్చింది. జివిఎంసి 33 వ వార్డు లోని రైల్వే న్యూ కాలనీ లో గల శ్రీ గౌరీ సేవా సంఘం లో కాపు సంఘం కాపుల ఆత్మీయ కలయిక పేరుతో సమావేశాని నిర్వహించింది. సమావేశంలో వైజాగ్ నగర కాపు ప్రముఖుల తో పాటు ముఖ్యంగా నార్త్ నియోజకవర్గంలో నివసించే 1000 మందికి పైగా సంఘ సభ్యులు పాల్గొన్నారు. అర్బన్ కాపు సంఘం అధ్యక్షులు, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో పలువురు వక్తలు మాట్లాడుతూ గంటా లాంటి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి నార్త్ లో పోటీ చేయడం నార్త్ నియోజక వర్గం తో పాటు విశాఖ ప్రజల అదృష్టమన్నారు. సేవా దృక్పథం, సమర్ధ నాయకత్వం, అద్భుతమైన పరిపాలనాదక్షత, స్నేహశీలి లాంటి గొప్ప వ్యక్తి గంటా గారిని కొనియాడారు. గంటా నగరానికి వచ్చిన తర్వాత సిటీ రూపు రేఖలు మారిపోనున్నాయని, గంటా ముందు, గంటా తర్వాత అన్నట్టుగా నగరం అభివృద్ధి చెందుతుందన్నారు.

33 34 వార్డుల్లో ఉన్న కాపు కులస్తులు అంతా శ్రీనివాసరావుకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అపూర్వ విజయాన్ని అందించాలని కోరారు. అలాగే అధికారంలోకి రాగానే కిరోసిన్ అమ్మకందారుల సమస్యల పరిష్కారంతో పాటు, కాపుసామాజిక భవంతి కి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ ఇలాంటి ఆత్మీయ మద్దతు సమావేశాన్ని ఊహించలేదన్నారు. 1999 లో రాజకీయాలకు వచ్చిన వెంటనే టీడీపీ, చంద్రబాబు నాయుడు గారు ఆదరిస్తే విశాఖ వాసులు ఆత్మీయంగా అక్కున చేర్చుకున్నా రన్నారు.

ఉత్తర నియోజకవర్గానికినేను రాగానే కొంతమంది 45 వేల ఓట్ల మెజారిటీతో గెలుపు ఖాయమని తెలిసిందన్నారు. నామినేషన్ వెయ్యగానే కాపు కులస్థుల ఓట్లన్నీ తనకేనని అర్థమైందని అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద మెజారిటీకి అర్హత ఉన్న నియోజకవర్గం నార్త్ అని తెలిపారు.

ఇక దేశం గర్వించదగ్గ నాయకుడు చంద్రబాబు అయితే దేశం సిగ్గుపడే నాయకుడు ప్రతిపక్ష నేత జగన్ అని గంటా అన్నారు. ఇప్పుడే కాదు మళ్ళీ మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలని, మనం ఇలానే అభివృద్ధి బాట కొనసాగించాలని గంటా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తానుఎన్నికల్లో గెలిచిన తర్వాత, కాపుల సమస్యపై ముఖ్యమంత్రి తో మాట్లాడతానని, అలాగే సంఘానికి స్థలం, భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత భరణి కాన రామారావు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాశి విశ్వనాథం, పార్టీ మహిళా నేత గాయత్రి,కాపు ,తెలగ సంఘాల నేతలు సంజీవ నాయుడు, రామ జోగి , రామచంద్ర రావు త్రినాధ రావు ,సత్తిబాబు, ముక్క ముత్యాలనాయుడు , అనేకమంది ప్రముఖులు , యువకులు, మహిళలుపాల్గొన్నారు

## జగన్ ప్రజల గుండెల్లో నిలుస్తారు



డాబా గార్డెన్స్: పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసి వారి సంక్షేమం కోసం పేధలకు అనేక పదకాలను ప్రవేశ పెట్టిన ఘనత స్వర్గీయ వై.ఎస్.రాజశేఖరరెడ్డికే సాధ్యమైయ్యిందని, వైయస్ రాజశేఖరెడ్డి వలె జగన్మోహన్రెడ్డి కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వైసిపి సీనియర్ నాయకులు, అమలాపురం ఎంపీ రవీంద్ర బాబు అన్నారు. గురువారం మద్దిలపాలెం దరి వైకాపా పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అడుగు జాడల్లో నడిచిన వ్యక్తి మాజీ సి.బి.ఐ.అదికారి జె.డి.లక్ష్మీనారాయణ అని, ప్రజల కొరకు నీతినిజాతీగా పనిచెయ్యవల్సిన అదికారులు ఇలా పార్టీలకు తోత్తులుగా మారడం దురదృష్టకరమని అందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన రెండు పార్టీలు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని దీనిపట్ల రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతయినా ఉంది అని స్పష్టం చేశారు. అన్ని పార్టీలు కలిసి ఒక వేదికగా వైఎస్ఆర్ పార్టీని దోషిగా చూపించాలని చూడటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని స్పష్టం చేశారు. ఎన్ని పార్టీలు కలిసి పోటి చేసినా రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చెయ్యడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పార్టీ అదనపు కార్యదర్శి రవిరెడ్డి ,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బి ఎస్ కృష్ణ (ఆల్ఫా కృష్ణ) రెయ్యి వెంకటరమణ, ఎన్ కాళిదాస్ రెడ్డి ,బోని శివరామకృష్ణ పార్టీ ముఖ్య నాయకులు రాజబాబు నాని చొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు .

## చంద్రబాబుకు రుణపడి ఉంటాం

కొయ్యూరు : పూరిపాకలో జీవనం సాగిస్తున్న మాకు చంద్రన్న పుణ్యమా అని ఇల్లు నిర్మించుకున్నామని మండలంలో మాకవరం గ్రామానికి చెందిన జీలుగు రాజమ్మ అన్నారు. గత ఏడాది ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేస్తూ అనుమతులు ఇవ్వడంతో ప్రభుత్వం సమకూర్చిన రూ.2.25లక్షలతో పాటు కాయకష్టం చేసి మరో లక్ష జత చేసి తమ కుటుంబానికి సరిపడా ఇల్లు నిర్మించుకున్నామన్నారు.

దీంతో మాకు పక్కా ఇంటి కళ నెరవేరిందన్నారు. ఇందుకు సహాయం అందించిన ప్రభుత్వానికి తమలాంటి పేదలకు పక్కా ఇల్లు కలనెరవేరేలా పథకం ఏర్పాటు చేసిన చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే
# పవన్ కల్యాణ్ను గెలిపించాలి



విశాఖపట్నం : దక్షిణ నియోజకవర్గం 27 వార్డులో సతీ సమేతంగా ప్రచారం ప్రారంభించిన గంపల గిరిధర్ బుధవారం ఉదయం 27వ వార్డు లో గల భీమ్ నగర్ ర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలవేసి ఇ సతీసమేతంగా ప్రచారం ప్రారంభించారు.

వార్డులో లో ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ నాయకుడ పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టబోయే అభివృద్ధి పథకాలను అందరికీ కి తెలియజేశారు పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ అందరికి అందాలంటే జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న దక్షిణ నియోజకవర్గ చెందాలని జనసేన పార్టీ ఓటు వేసి పట్టం కట్టాలని కోరారు వార్డులో లో పూర్తి వారి మాన్యం వీధి డాబా గార్డెన్స్ కృష్ణ గార్డెన్స్ గొల్లపాలెం కనకల దిబ్బ సరస్వతి పార్క్ సూర్యాబాగ్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు ప్రచారంలో లో గంపల శ్రీజ గిరిధర్ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ మూకి శ్రీనివాస రావు మద్ది రాజశేఖర్ రెడ్డి ఇ కృష్ణ సునీల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు



వార్డ్ లో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పుగర్ వద్ద ప్రచార సభ లో వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ ఎశ్రీఖ అబ్యర్ధి అక్కరమాని విజయనిర్మల , వైసీపీ ఎంపీ అబ్యర్ధి ఎజజ సత్యనారాయణ గారిని గెలిపించాలని కోరారు.

ప్రజలందరి శ్రేయస్సు కోసం ప్రియతమ నేత, జన నేత జగన్మోహన్ రెడ్డి గారిని సీఎం చేయాలని, అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



*సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 31న విశాఖలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేయబోయే బహిరంగ సభ ,ఇతర కార్యక్రమాలపై మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, పి జి వి ఆర్ నాయుడు (గణబాబు), పార్టీ నగర అధ్యక్షుడు ఎస్ ఏ రెహమాన్, పార్టీ కార్యదర్శి పట్టాభిరామ్ ,పార్టీ అధికార ప్రతినిధి కాశీ విశ్వనాథంలతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన ప్రణాళికను నేతలు రూపొందించారు.*

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

## అరకు శాసనసభ ఎన్నికల్లో బరిలో 11మంది అభ్యర్థులు

అరకులోయ :అరకు అసెంబ్లీ బరిలో 11 మంది, వచ్చే నెల 11న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో అరకులోయ నియోజకవర్గం నుండి 11 మంది అభ్యర్థులు ఉన్నట్టు అరకులోయ శాసనసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధాకర్ రాజు తెలిపారు. గురువారం 28వ తేదీన నామినేషన్ ఉపసంహరణ గడువు కావడంతో నామినేషన్ వేసిన 11 మంది కూడా బరిలో ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు తెలుగుదేశం పార్టీ తరఫున ఎఱఉఝుతీఱ శ్రావణ్ కుమార్ వైఎస్ఆర్ సి పి తరుపున చిట్టి, పాల్గొన్న జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున పి, శాంతి కుమారి, సిపిఎం, పార్టీ తరుపున కిలో, సురేంద్ర, బిజెపి తరుపున బజ్జో నాయుడు తో పాటు ఇండిపెండెంట్ లుగా నర్సింగ్ సూర్యనారాయణ, సివేరీ, దోను, బుక్కా, రాజేంద్ర ప్రసాద్ జన జాగృతి, దేవిక బరిలో నిలుచున్నట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## అధీప్‌రాజ్‌కు పరవాడ మండల ప్రజలు బ్రహ్మరథం



పరవాడ: పరవాడ మండలములో ఎన్నికల ప్రచారము గురువారము రెండోరోజు రావాడ, వెన్నెలపాలెం, కలపాక,దేశపాత్రుని పాలెం, పి.బోనంగి,గొర్లివానిపాలెం,తాణాం తథితరగ్రామంలో ఇంటింటికివెళ్ళి ప్రచారమూచేసారు. వైసిపి ప్రవేపెట్టి నవరత్నాలుతో రాష్టము అభివృద్ది చెందితుందనీఅన్నారు.అడుగుఅడుగునా అదీప్ రాజ్ కుప్రజలు బ్రహ్మరథంపట్టారు.ఏంపి అభ్యర్థిసత్యవతిమాట్లడుతూఈఎన్నికల్లోతనను గెలిపించాలనీప్రజలును కోరారు. ఈకార్యక్రమంలో రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,జిల్లాప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు,వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు, పైలసన్యాశిరాజు, కూంద్రపుసీతారామయ్య, బురదరాజు,పైలహరేష్ , బండారురామారావు, కోనరామారావు,వెన్నెలసన్యాశిరావు మరియుఅదిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపిసి పనితీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



పరవాడ:నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్టీపిసి)సంబందించి పవర్ ఏయే రాష్టలకు సరఫరాచేస్తుంది సియస్ అర్ నిదులుతో పరిసర గ్రామాల్లో అభివృద్దిపనులు ఎంతవరకు చేసామో,బొగ్గు ఎక్కడనుండి దిగుమతిఅవుతుందో తథితరఅంశాలుపై పవర్ ప్రజంటేషన్ ద్వారాఅవగాహన కల్పించారు. గురువారము దీపాంజలినగర్ లో గలసాముద్రికహల్ లో జరిగిన విలేఖర్లు సమావేశానికి ముఖ్యఅతిథిగా జిజిఎమ్ ఎ.అర్ .మైతిపోల్గోన్నారు. అనంతరము అయన మాట్లడుతూ సింహద్రి ఎన్టీపిసిలో నాలుగుయూనిట్ల్ నుండి రెండువేల మేగావాట్లు సామర్ద్యం కలిగిఉందనిఅన్నారు. అంద్రప్రదేశ్ ,తెలంగాణా,తమిళనాడు,కేరళ, పాండిచ్చేరి,కర్ణాటక వంటి అరు రాష్టాలుకు పవర్ అందిస్తుందని అన్నారు. సియస్ అర్ నిదులు ద్వారా చుట్టుప్రక్కలగ్రామాలుకు ఎంతో అభివృద్దిచెయడము జరిగిందనుఅన్నారు. ఈకార్యక్రమంలో ఒఅండ్ ఏమ్ జిఎమ్ ఎసి సాహు,టియస్ జిఎమ్ యస్ పి సింగ్ ,టి.యస్ మేనజర్ పి.సుందరి,ఎజిఎమ్ శివప్రసాద్, పిఅర్వో మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతికి ఉచితంగా ఉపాధి కోర్సులు

విజయనగరం : జిల్లా పూసపాటిరేగలో నిరుద్యోగ యువతకు ఉపాధి కోర్సులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లుగా విశాఖపట్నంకు చెందిన నైపుణ్య భారతి సంస్థ అధ్యక్షులు హర్ష రవితేజ తెలిపారు. ఈ శిక్షణలో అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి, వారికి ఉపాధి కూడా చూపుతామని తెలిపారు. నిరుపేద యువతకు సేవ చేసి, వారిని ఉన్నతంగా నిలపాలనే లక్ష్యంతో ఈ సంస్థ ఇంగ్లీషు, కంప్యూటరు కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. 10వ తరగతి, ఐ.టి.ఐ. లేదా అంత కంటే పై చదువులు చదివిన యువతీ, యువకులు అర్హులని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఎలక్ట్రికల్ మీటరు రీడింగు, ఇన్వెంటరీ ,200/-ల నుండి రూ॥ 15 వేలు వరకు వేతనం కల్పిస్తామన్నారు.

## ఇక మార్పు అనివార్యం : బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కవిత



విజయనగరం : అక్రమాలు, అన్యాయాలతో కూరుకుపోయిన చంద్రబాబు పాలన నుండి రాష్ట్ర ప్రజలు మార్పుకోరుతున్నారని, ప్రధాని మోడీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేసే సత్తా ఉన్న బీజేపీవైపు ప్రజలు చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సినీ నటి కవిత అన్నారు. గురువారం విజయనగరం పార్లమెంటరీ బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి పాకలపాటి సన్యాసిరాజు, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కుసుమంచి సుబ్బారావుతో కలసి మీడియాతో మాట్లాడారు. గత నాలుగు న్నరేళ్లలో చంద్రబాబు ప్రజలకు చేసింది లేదని, కేవలం ప్రచార ఆర్భాటమేనని విమర్శించారు. పలు కేసుల్లో స్టేలతో కొనసాగుతున్న చంద్రబాబుకి భయం పట్టుకుందని, ఓడిపోతే ఎక్కడకు జైలుకు వెళతానోనని అభద్రతతో ఎన్నికల ప్రచారాల్లో నన్ను కాపాడే బాధ్యత ప్రజలదేనని, కంచుకోటగా నిలవాలని చెబుతున్న తీరు చూస్తుంటే రాష్ట్రంలో ఆ పార్టీ పరిస్థితి తేటతెల్లమవు తుందన్నారు. ఏపీలో ఇసుక మాఫియా, మహిళలపై అత్యాచారాలు, పలు అవినీతి అక్రమాలు పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయని కవిత ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు సైతం నిధులు కేంద్రం నుండి వస్తున్నవేనని రాష్ట్ర ప్రజలు గమనించాలని కోరారు. రైతులు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి మోసగించిన బాబు ప్రజలకు ఏమీ చేయకపోగా డ్వాక్రా మహిళల పొదుపుచేసిన వడ్డీ డబ్బుతోనే పసుపు, కుంకుమ క్రింద నిధులు వారి ఖాతాలో వేసి, తాను చేసినట్లుగా ప్రచారం పొందారని విమర్శించారు. ఆయన లేకపోతే జీవితమే లేదనే కొత్త పల్లవితో అమాయ ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పథకాలు గురించి వృద్ధురాలిని అడుగగా చంద్రబాబు తెలియదుగానీ ప్రధాని మోడీ గురించి తెలుసు అని చెప్పడం చూస్తుంటే ప్రజల గుండెల్లో, ప్రతీ ఇంట్లో బీజేపీ పట్ల, మోడీకి ఉన్న ఆదరణ నిరూపితమవుతుందన్నారు. చంద్రబాబుకు, ప్రధాని మోడీకి మధ్య గొడవలు ఉండొచ్చేమోగానీ రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో, అభివృద్ధి పనుల్లో బీజేపీ ప్రభుత్వం ఏనాడూ తేడా చూడలేదని అన్నారు. ప్రజల సౌభాగ్యమే బీజేపీకి ముఖ్యమని ఆమె స్పష్టం చేశారు.

ప్రజలు ఓటు ఆయుధంతో రాష్ట్రంలో అధికార పార్టీని ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నా రన్నారు. ఎంపీ అభ్యర్థి పాకలపాటి సన్యాసిరాజు మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల మేని ఫెస్టోలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసారన్నారు. డ్వాక్రా మహిళలకు, రైతులకు, విద్యార్థులకు, విద్యార్థినులకు, నిరుద్యోగులకు, గర్భిణీ మహిళలకు, చేనేత కార్మికులకు, మత్స్యకారులకు ఆర్థిక ఆసరా, రుణ సదుపాయాలు, ప్రోత్సా హకాలను హామీల్లో పెట్టడం జరిగిందన్నారు. జ్యూట్ పరిశ్రమలు మూత కారణంగా ఉపాధి కోల్పోయిన కార్మి కులకు కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పిం చేందుకు వారికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభంజనం వీస్తోందని, కేంద్రంలో మోడీ నాయకత్వంలో తిరిగి అధికారంలోకి రావడమే కాకుండా ఏపీలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం గజపతినగరం, బొబ్బిలిలో జరిగే ప్రచారానికి తరలివెళ్లారు.

## పెద్దాపురం ఎన్నికల బరిలో 10 మంది అభ్యర్థులు ఖరారు

### - రిటర్నింగు అధికారి ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు

పెద్దాపురం : అసెంబ్లీ నియోజకవర్గానికి గురువారం నామినేషన్లు ఉప సంహరణ అనంతరం 10 మంది అభ్యర్థులు పోటీకి నిలిచారని నియోజకవర్గ రిటర్నింగు అధికారి ఆర్డీఓ వసంతరాయుడు తెలిపారు. నామినేషన్లు పరిశీలన సందర్భంగా 13 మంది అభ్యర్థులు ఆమోదయోగ్యమైనవిగా గుర్తించగా, బుధవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన తుమ్మల శ్రీఆంజనేయులు, ఉప సంహరణ చివరిరోజైన గురువారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన తోట వెంకటనరసింహం, ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి కొండిపూడి రవిబాబు ఉప సంహరించుకున్నారు. మిగిలిన 10 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు. వీరిలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప, భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి తమ్మల దొరబాబు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకటరామ్ కుమార్, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వై.ఎస్.ఆర్.సి.పి) అభ్యర్థిని తోట సరస్వతి (వాణి), పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి వేటుకూరి అమ్మన్న, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి గోరకపూడి చిన్నయ్యదొర, జనజాగృతి పార్టీ అభ్యర్థిని కలిదిండి రమణమ్మ, జన సేన పార్టీ అభ్యర్థి తుమ్మల రామస్వామి (బాబు), ముందడుగు ప్రజాపార్టీ అభ్యర్థి దివిలి సతీష్, స్వతంత్ర అభ్యర్థి జోకా వెంకటశ్రీనివాస్ విజయ్ కుమార్‌లు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్.ఎస్.వి.బి.వసంతరాయుడు తెలిపారు.

## వైసీపీ జనసేనలకు తగిన బుద్ధి చెప్పండి



### బుద్ధ నాగజగదీష్ పిలుపు

అనకాపల్లి : వైసీపీ జనసేన బిజెపి పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని వారు చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ముఖ్య నాయకులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. తెలుగుదేశంపార్టీకి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రయోజనాలకు బంగం కలిగించేరీతిలో వ్యవహరిస్తున్న పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి కుట్రలను కుతం త్రాలను తిప్పి కొట్టా లన్నారు. సంక్షేమ కార్యక్రమా లను అభి వృద్దిని వివరించి ఓట్లు అడగాలని కోరారు. ప్రతీ కార్యకర్త ఎన్నికలు అయ్యేవరకు అవసరాంతంగా గెలుపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. రెచ్చగొట్టే విదంగా, ప్రచారం నిర్వహిస్తున్న పార్టీలను గమనించాలన్నారు. సభ్యతా, సంస్కారం లేకుండా మాట్లాడే వారికి తగిన గుణపాటం చెప్పాలన్నారు. ప్రజలే తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. ప్రజలు తెలుగుదేశంపార్టీకి అనుగుణంగా తీర్పు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించుకున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జనంలోకి వెళ్లి నిజాలు వివరించాలని సూచించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్, నిమ్మదల త్రినాధరావు, డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, నూకాంబిక దేవస్థాన మాజీ చైర్మన్ కొణతాల వెంకటరావు, బొడ్డేడ జోగినాయుడు, నూకయ్య నాయుడు, మళ్లరాంబుజ్జి, పివి రమణ, మురళీ, సంతోష్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అభ్యర్థి డా॥ సత్యవతి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబురాజు సుడిగాలి పర్యటన



యలమంచిలి : యలమంచిలి పట్టణంలో గురువారం నాడు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డా॥ సత్యవతి అధ్వర్యంలో పట్టణంలో పలువీధుల్లో ప్రచారం నిర్వహించారు. డా॥ సత్యవతితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు) ప్రచారదంలో ప్యాన్ గుర్తికి ఓటు వేయమని అభ్యర్థిస్తు ప్రచారం కొన సాగించారు. ప్రచారం రథం ముందు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహిస్తు ముందుకు సాగారు. ఈ ప్రచారం పట్టణంలో ఎన్.టి.ఆర్ కొలనీ ప్రారంభ మైయి ఉలకపేట, తులసీనగర్, పాతవీధి, కుమ్మరవీధి మీదగా ధర్మవరం చేరుకుంది. వీరి వెంట బొద్దపు ఎర్రయ్యదొర, దాడి గంగాధర్, బెజవాడ నాగేశ్వరరావు, కొఠారు కొండబాబు, రాజాన శేషు, ఆడారి రాధకృష్ణ, దాసరి కుమార్, రమణ, పిల్లా గోవింద్, యల్లపు శ్రీను, పండూరి హరినాథ్, పడాల శ్రీను, రెడ్డి గోవింద్, రాజాన శ్రీను, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్నది రాజన్నరాజ్యం, జగనన్న ముఖ్యమంత్రి ఖచ్చితంగా అవుతారు - అన్నంరెడ్డి అధీప్‌రాజ్



సబ్బవరం : 2019 ఎన్నికలలో రానున్నది రాజన్న రాజ్యం, జగనన్న ముఖ్యమంత్రి అవుతారని అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఉన్న వైసిపి కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధీప్‌రాజ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా అధీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రజలారా రానున్నది రాజన్న రాజ్యం మన జగనన్న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.చంద్రబాబు కల్లబొల్లి మాటలు నమ్మవద్దు ఆయన మోసకారి ముఖ్యమంత్రి టిడిపి చరమగీతం పాడిందని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా కలిసి కట్టుదారుని చేయండి.అప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు. అనంతరం వైసిపిలో 200 మంది పెదనాయుడుపాలెం వైసిపిలో చేరారు. వారిని సాధర పూర్వకంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వైసిపి పార్టీ కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసిసెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, మాజీ సర్పంచ్ మండల సముద్రం, గొర్లె శ్రీను, కిల్లి శ్రీను, కర్రి బాబు, వడ్డాది అప్పలరాజు, సబ్బవరపు సత్యనారాయణ,గొర్లి రమణ, సబ్బవరపు రమేష్, ధనిమిరెడ్డి శ్రీను, నాగభూషణం, కన్నా, టి శేఖర్, ఎల్ కేశవరావు, పరవాడ రమణ తదితరులు పాల్గొన్నారు.



విశాఖ ఉత్తర నియోజకవర్గం 12వవార్డు, అక్కయ్యపాలెం కనకమహాలక్ష్మి బ్యాంక్ ప్రాంతంలో ఉత్తర నియోజకవర్గ జనసేన అభ్యర్థిని పసుపులేటి ఉషాకిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## కాంగ్రెస్‌పార్టీకి అధికారంలోకి వస్తే మళ్ళీ పూర్వ వైభవం వస్తుంది



విశాఖపట్నం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజల విసిగిపోయారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే పూర్వ వైభవం రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ దక్షిణ నియోజకవర్గ అభ్యర్థి హైదర్‌ఆలీ సింకా అన్నారు. గురువారం 30వవార్డు, అల్లిపురం మహాత్మాగాంధీ కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ప్రచారం ప్రారంభించారు.

దొండపర్తి 15వవార్డు, పాతపోస్టాఫీసు తదితర ప్రాంతాలలో ప్రచారం కొనసాగించారు. అడుగడుగునా ప్రజలు నీరాజనం పలికారు.

## సంక్షేమ పథకాలు అమల్లో టీడీపీ ప్రథమం

నాతవరం : సంక్షేమ పథకాలు అమల్లో టీడీపీ ప్రభుత్వం ముందుందని నర్సీపట్నం టీడీపీ అభ్యర్థి, మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం వల్సంపేట, చమ్మచింత, మాధవనగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధుల కొరత రానివ్వలేదన్నారు. మహిళలకు పసుపు కుంకుమ, రైతులకు రుణమాఫీ, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లతో ఆదుకున్నారని తెలిపారు. నవ్యాంధ్ర రథసారధి చంద్రబాబుకు మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సైకిల్‌కు ఓటు వేయాలని గెలిపించాలన్నారు. అనంతరం చమ్మచింత గ్రామానికి చెందిన వైసిపి మద్దతుదారులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కాళపు అప్పారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మశ్రీ ధర్మ రథ ప్రచారం

చోడవరం : రోలుగుంట మండలంలోని గురువారం ధర్మశ్రీ ధర్మ రద ప్రచారంలో విశేషజనం అడుగడుగునా స్పందిస్తూ అక్కునచేర్చుకొని వాళ్ళకన్నీటిగాధలతో ఒకరు నాకుపెంక్షను రాలేదంటూ మరొకరు మకుసరైన బాత్రూమ్స్ లేవంటూ ఇంకొకరు ఉండడానికి ఉండడానికి సరైనవసతి లేదంటూ మరొకరు టీ స్టాలుకు చెందిన ఆడపడుచులు నాకు ఎటువంటి పెంక్షన్సు లేవు నేను దీనిమీదే బ్రతుకుతున్నానని చెప్పడంతో ధర్మశ్రీ స్పందిస్తూ ఆమెచేతులోని పకోడీవేస్తున్న ముకిడి తీసుకొని ధర్మశ్రీపకోడివేస్తూ నీకేం భయంలేదంటూ త్వరలోజగనన్న వస్తాడంటూ నీకన్నీళ్ళు తుడిస్తాడంటూ ఆమెభుజంతట్టి ఓదార్పునిస్తూ ఆమెకన్నీళ్ళు తుడిచాడు ప్రస్తుతం వున్నా పింఛన్ల పెంపుద్వారా వృద్దులకు వితంతువులకు జగనన్న రెండువేలు రూపాయలు ఇస్తామంటూ ప్రతి వృద్ధువితంతువులకు ఈఅవకాశాన్ని కల్పిస్తామంటూ హామీఇచ్చారు దీంతో అక్కడున్న మహిళలు అందరు ఆనందభాష్పలతో మమ్ములను ఆడుకొనేనాధుడు జగనన్న వస్తున్నాడంటూ ధర్మశ్రీ వెన్నుతట్టి మహిళలు వృద్దులు పిన్నలు పెద్దలు కార్యకర్తలు ధర్మశ్రీ ధర్మాధానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు అలాగే చోడవరంమండలం ప్రక్కనేవున్న నరసయ్యపేట గ్రామాన్ని సందర్శించడముతో అగ్రామప్రజలు మాకుమూడునెల్లనుంచి కొళాయిలు పనిచెయ్యలేదంటూ కనీసం త్రాగడానికికూడా ఛుక్కుడునీళ్ళులేక నానావస్థలు పడుతున్నామంటూ ప్రక్కగ్రామాలకుపోయే నీళ్ళుతెచుకోవలసి వస్తుందంటూ వాళ్ళ లాగేమాకు నిధులు వస్తున్నప్పుడు మాకెందుకు నీళు ళ్ళఇవ్వకపోవాలి అని అడగడంతో స్థానిక సర్పంచి సెక్రటరీని మోటారుభాగు చెయ్యకుండా వద్దనడం దీంతో అధికారులు అధికారప్రభుత్వానికి తలొగ్గి ఏమిచెయ్యలేకపోవడం చూస్తుంటే అధికారపార్టీ నాయకులూ అంధకారంలోమునిగి తేలుతున్నారని ఇక్కడ పరిస్థితులే నిదర్శనమన్నారు తీరా ఇంటింటికి కొళాయి అంటు డాబులు చెప్పుకోవడం తినడానికి తిండిలేదుగాని మీసాలకు సంపెంగనూని అన్నట్టుందోయ్ అధికారప్రభుత్వం అమిలు అధికారప్రభుత్వానికి బుద్దిచెప్పేసమయం దగ్గరపడిందంటూ ప్రజలదయ్యబట్టడంతో ధర్మశ్రీ వెంటనేస్పందించి అధికార యంత్రాంగంతో మాట్లాడి చేయిస్తానని చెప్పారు జగనన్న వస్తే ఇంటింటికి కొళాయి కూడాఇస్తానని అన్నారు.



# ప్రచారాల్లో హోరెత్తిస్తున్న : అంగ రాంప్రసాద్



ములగాడ: అభివృద్ధి జరగాలంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ అన్న రావాలనే ఉద్దేశ్యంతో జీవీఎంసీ 47 వ వార్డు పరిధిలో శ్రీహరిపురం నుండి కోరమండల్ వరకు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు నాయకులతో కలిసి వైఎస్సార్ సీపీ నాయకులు స్టేట్ ఎడ్యుకేట్ నంబర్ అంగ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ ప్రచారంలో ఇంటింటా నవరత్నాల కరపత్రాలను పంచుతూ వాటి గురించి వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని రాష్ట్ర అభివృద్ధికి జగన్ పాటు పడుతున్నారని ఆ దిశలోనే సంవత్సరం పాటు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఇదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలు అందరి ఆదరాభిమానాలు మన్ననలు పొందిన నాయకుడు మచ్చ లేని మనిషి డాక్టర్ మళ్ల విజయప్రసాద్ ఆయన గతంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందించాలని రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఇదే తరహాలో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ మీ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ పై వేసి గెలిపించాలని పార్టీ కోసం పారిశ్రామిక ప్రాంతం అంతా ఒక సైనికుల్లా కష్టపడుతున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ధర్మ అప్పారావు కాకి సీతారాంరెడ్డి ఉద్దా భాస్కర రావు గుంట సుందర్ రావు శివలక్ష్మి అధికశాతం మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో రెపరెపలాడుతున్న తెలుగుదేశం పార్టీ జెండాలు



ములగాడ: అభివృద్ధే ధ్యేయంగా పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గణబాబు అన్నారు జీవీఎంసీ 49వ పరిధిలోగల మల్కాపురం పురవీధుల్లో మేళతాళాలతో ప్రచార కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ఇంటింటా కరపత్రాలు పంచి తూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని స్థానిక ప్రజలను కోరారు అనంతరం మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామని రానున్న ఎన్నికల్లో మీ అందరి ఆదరాభిమానాలతో మళ్ళీ ఎమ్మెల్యేగా మీ ముందుకు వస్తానని స్థానిక ప్రజలందరూ నాకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు ఉపాధ్యక్షులు మజ్జి మాలి నాయుడు శ్రీ లక్ష్మి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలాపు జోగి బాబు ఉరుకుటి తాతారావు సర్వసిద్ధి శ్రీనివాసరావు కాకి పోలిరెడ్డి ఊరుకుటి పైడిరాజు జెర్రీ పోతుల నర్సింగ్ రావు ఎమ్మార్పీఎస్ నాయకులు కాకర్ల రమణ అధిక శాతంలో మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపితోనే ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి : పురంధరేశ్వరి

గాజువాక : ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి వ్యక్తిగత సుస్థిరతకు బిజెపి అధికారంలోకి రావడం అవసరం అని మాజీ కేంద్రమంత్రి దగ్గుబాటి.పురంధరేశ్వరి అన్నారు.బిజెపి తరపున విశాఖ ఎంపీ బరిలో ఉన్న ఆమె గురువారం గాజువాక షీలానగర్ లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ టిడిపి ప్రభుత్వం తమపార్టీ సంక్షేమం అంటూ చెప్పుకుంటున్నారని అన్నారు.గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అవినీతి పాలన సాగిందన్న ఆమె జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు.విశాఖలో అధికారపార్టీ నేతలు ప్రభుత్వ భూములను దిగమింగి నిజాలు నిగ్గుతేల్చాల్సిన సిట్ నివేదికను బయటపెట్టకుండా నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరిగిందని అందుకు పోలవరం పనుల పునఃప్రారంభమే నిదర్శనమన్నారు.2009 లో ఉన్న స్కాముల పర్వానికి భిన్నంగా అవినీతి రహితపాలన ద్వారా స్కీముల పర్వానికి మార్చింది బిజెపి ప్రభుత్వమని అందువల్ల రానున్న ఎన్నికలలో కమలం గుర్తుపై ఓటువేసి తనను అలాగే గాజువాక బిజెపి అభ్యర్థి పులుసు.జనార్దనరావును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.టి.బి.ఎల్ అధినేత బాలాజీ,కృష్ణంరాజు,ప్రేమకుమారి అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14 వార్డులో K.K.రాజు ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం 14 వార్డు నక్కవాని పాలెం, క్రాంతి నగర్, ఏరియాలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచారం చేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో కె కె రాజు ప్రతి ఇంటికి, అపార్ట్ మెంట్స్ ల్లో కి వెళ్లి నివాసితు, కాపలా దారులతో మాట్లాడి మీకు మరియు మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కు ఉపయోగపడే నవరత్నాలు పథకాలు మన జగనన్న తీసుకొస్తున్నారని కావున ఒక్కసారి మన జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేసే అవకాశం కల్పించాలశీటే ప్రతి ఒక్కరూఫ్యాన్ గుర్తు పై ఓటు వెయిస్తూ మీ ప్రక్కన ఉన్న వారికి చెప్పి ఓటు వేయించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కె.సత్యనారాయణ రాజు సినీ నటి రమ్య శ్రీ, 14 వార్డు అధ్యక్షురాలు జి.వి.రమణి,జి.రమణా రెడ్డి,యస్.పద్మా రెడ్డి,ఉమా మహేశ్వర రెడ్డి,14 వార్డు నాయకులు,రాష్ట్ర పార్లమెంట్, సిటీ,నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తు న పాల్గొన్నారు.

# టిడిపికి 61వ వార్డు కార్యదర్శి గుడ్ బై

గాజువాక : గాజువాక నియోజకవర్గం 61వ వార్డు కార్యదర్శి బచ్చుల.త్రిమూర్తులు టిడిపికి గుడ్ బై పలికి వైసిపిలో చేరారు.ఈ మేరకు గురువారం చినగంట్యాడ వైసిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీజెండాను భుజాన మోసిన కార్యకర్తలకు టిడిపిలో గౌరవం దక్కలేదన్నారు.గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే నిరంకుశ వైఖరితో ముందు నుంచి పార్టీ పటిష్ఠతకు కృషి చేసిన వారిని పక్కనపెట్టి పూటకో జెండా మార్చే నాయకులకు,ఆయన అనుచర వర్గానికి పెద్దపీట వేశారని ఆరోపించారు.గాజువాక ప్రాంతాన్ని అభివృద్ధి చేయటానికి సమర్థవంతమైన నాయకత్వం అవసరమని భావించి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసిపి అభ్యర్థిగా ఉన్న తిప్పల.నాగిరెడ్డికి మద్దతు తెలుపుతూ వైసీపీలో చేరానని,నాగిరెడ్డి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో తిప్పల.వంశీరెడ్డి,మార్టుపూడి.పరదేసి రెడ్డి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

కాత్రేనికోన : ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున గ్రామాల్లో వ్యాధులు రాకుండా ఉండేందుకు స్థానిక వైద్యాధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు కాత్రేనికోన మండల అభివృద్ధి అధికారి, సూపరింటెండెంట్ ప్రసాద్ మండలం లో పదహారు పంచాయతీలకూ సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు గాను కొన్ని సూచనలు తెలియజేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన నీటిని క్లోరిన్ కలిపిన నీటిని త్రాగాలనీ మురికి గుంటలు వద్ద శుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే ప్రస్తుతం కోడి మాంసం, చేపలు, మేక మాంసం వంటివి విక్రయాలు ఎక్కువగా ఉన్నందున వీటిని ఎక్కడ పడితే అక్కడ వేయరాదనీ, అలాగే కాఫీ టి హోటల్ లో పరిశుభ్రత పాటించాలని సూపరింటెండెంట్ ప్రసాద్ సూచించారు. ఈవిషయమై మండల పదహారు పంచాయతీల గ్రామాల్లో టాంటాం ద్వారా ప్రజలకు తెలియజేశారు.

# వైఎస్ పాలన జగనన్నకే సాధ్యం



విశాఖపట్నం : సమస్యల రహిత నియోజకవర్గంగా చేస్తానని ద్రోణంరాజు అన్నారు. గురువారం 25, 30వార్డుల్లో కోటవీధి, చెలకపేట, అల్లిపురం, ఏడుగుళ్లు కూడలి తదితర ప్రాంతాలలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ వైసీపీ అభ్యర్థి ద్రోణంరాజు శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన జగన్‌కే సాధ్యమని అన్నారు. నన్ను శాసనసభ్యుడిగా జగన్‌ని ముఖ్యమంత్రిగా గెలిపించండి తద్వారా నియోజకవర్గం, రాష్ట్రాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఎటువంటి సమస్యలు లేకుండా సమస్యల రహిత నియోజకవర్గంగా చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల వారు ఆర్థికపుష్టి సాధించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో 25వ వార్డు అధ్యక్షుడు సూరాడ తాతారావు, 30వ వార్డు అధ్యక్షుడు మూలే రామిరెడ్డి, అప్పన్న, అలివేలు, మాజీ కార్పొరేటర్ ఆలేటి హేమలత, నల్లబాబు, ముత్తు సోములు, ముత్తు శ్రీను, ఎండీ హీరా తదితరులు పాల్గొన్నారు.

# స్వల్పంగా పెరిగిన బంగారం ధర

న్యూఢిల్లీ: నగల వ్యాపారులు, రిటైలర్ల నుంచి డిమాండ్ ఊపందుకోవడంతో పసిడి ధర గురువారం స్వల్పంగా పుంజుకుంది. పది గ్రాములకు రూ.35 పెరిగి రూ.33,095కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో 99.9 స్వచ్ఛత కలిగిన బంగారం ధర పది గ్రాములకు రూ.35 పెరిగి రూ.33,095కు చేరుకోగా, 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం ధర పది గ్రాములకు రూ.35 పెరిగి రూ.32,925కు చేరుకుంది. సార్వభౌమ పసిడి పథకంలో 8 గ్రాముల బంగారం ధర రూ.26,400 వద్ద స్థిరంగా కొనసాగుతోంది. మరోవైపు వెండి ధర మాత్రం కిలోకు రూ.270 తగ్గి రూ.38,850కు దిగొచ్చింది.

# విద్యార్ధులకు మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ లో ఉన్న దీవిస్ కంపెని వారి ఆద్వర్యం లో భీమిలి మండలం పెదనాగమయ్య పాలెం,చిన నాగమయ్యపాలెం పరిదిలో ఎం.పి.ఉ. పి. స్కూల్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో సుమారు 120 మంది విద్యార్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసారు.ఇందులో సి.ఎస్.ఆర్ టీం డాక్టర్స్ దివాకర్, డాక్టర్ వంశీ,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వినయ్ కుమార్ లు మరియుదీవిస్ సామాజిక సేవా విబాగం అదికారి ఇ ఎస్ నాగరాజు, మోహనరావు, హెచ్ ఎం లు శశికళ,అచ్యుత్ రావు,శ్యాంసుందర రావులు పాల్గొన్నారు.

# భీమిలి నియోజక వర్గం నుండి పదిమంది పోటీ

భీమునిపట్నం : అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్స్ ఉపసంహరణ అనంతరం మొత్తం పది మంది అభ్యర్ధులు పోటీ లో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బాలా త్రిపుర సుందరి తెలియ జేశారు. కోరాడ అప్పారావు బీజేపీ నుంచి, తెడ్డు రామదాసు. కాంగ్రెస్, అవంతి శ్రీనివాసరావు వైసీపీ, సబ్బం హరి. టీడీపీ, కె అచ్చెం.నాయుడు ఇండిపెండెంట్, జి. రాజేష్. శివసేన, పి నాగసందీప్ జనసేన దొడ్డి.ప్రభావతి. జనజాగృతి పార్టీ, కూన బాబురావు ఇండిపెండెంట్, బంక వెంకటప్పారావు ఇండిపెండెంట్.గా మొత్తం, పదిమంది పోటిలో ఉన్నారని తెలిపారు.

# భీమిలి తగరపువలసలో వైకాపా ప్రచారం



భీమునిపట్నం : తగరపువలస 6వ వార్డ్ లో వైకాపా అభ్యర్ధి ముత్తం శెట్టి శ్రీనివాసరావు (అవంతి) తరపున ఆయన సతీమణి శ్రీమతి జ్ఞానేశ్వరి ప్రచారంలో పాల్గొన్నారు. రాష్టం లో ఒక మార్పుకు వైస్సార్సీపీ ని గెలిపించాలని కోరారుప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె వెంట పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైకాపా అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు భీమిలి మండలం కే. నగరపాలెంపంచాయతీ లో వాసుపల్లి అమ్మోరు ఆధ్వర్యం లో సుమారు వంద మంది వైకాపా లో చేరారు. వాసుపల్లి చిన్నారావు, పీ.అప్పలరాజు, వాసుపల్లి శివ, పీ. కృష్ణ , పీ. సత్తి బాబు, రాగత లక్ష్మణ రావు ,వాసుపల్లి శ్రీను, మైలపల్లి మహేష్, రాగత ఎల్లాజీ, వాసుపల్లి అమరనాథ్ ,పీ.గణేష్ ,చిన్న శంకర్. లకు వైసిపి పార్టీ కండువా కప్పి అవంతీ పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రతి పేదవానికి సంక్షేమ కార్యక్రమం ద్వారా న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తు పై వోట్ వేసి అత్యంత మెజారిటీ తో గెలిపించాలని మీకు సేవ చేసుకునేభాగ్యాన్ని కలిగించాలని కోరారు. లగే భీమిలి డివిజన్ 14వ వార్డ్ , 24వ వార్డ్ రాయపాలెం,బ్యాంకు కాలనీ, మామిడిపాలెం గ్రామాలలో ప్రచారానికి వెళ్లి అక్కడ ప్రజలసమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో జ్ఞానేశ్వరి, కళింగరాజు, కేకెనాయుడు, రాము , శ్రీరామ్ మూర్తి , కరుణాకర్ రెడ్డి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

# 38 వార్డులో వైకాపాకు బ్రహ్మారధం



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సాయంత్రం 38 వార్డు లో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మురళీ నగర సమీపంలో గల మసీదు జంక్షన్ నుండి ప్రారంభమై ఎన్ జి జి ఓ ఎస్ కోలని, ఏ ఎస్ ఆర్ నగర్, బర్మా కోలని ప్రాంతంలో 150 మోటార్ సైకిళ్ళు, 500 మంది మహిళలు యువకులతో బారి జనసందోహం మధ్య ర్యాలీ సాగింది. ఈ ప్రచార ర్యాలీ లో దారిలో అడుగడుగునా మహిళ హారతులు పట్టి స్వాగతం పలుకగా కొంతమంది సాలువాలు తో సన్మానం చేస్తూ, కొంత మంది పూల మాలతో సత్కరించి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మనందరి సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలంటే ఒక్కసారి మన జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి ని చేయాలని ప్రతి ఒక్కరూఫ్యాన్ గుర్తు పై ఓటు వెయిస్తూ మీ ప్రక్కన ఉన్న వారికి చెప్పి ఓటు వేయించాలని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి ఎం వి వి సత్యనారాయణ, మాజీ శాసనసభ్యుడు తైనాల విజయ కుమార్, విశాఖ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కె.సత్యనారాయణ రాజు, నియోజకవర్గ పరిశీలకులు పక్కి దివ్వాకర్, 38 వార్డు అధ్యక్షుడు బొడ్డు ఎర్రినాయుడు, నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి తోపాటు రాష్ట్ర , సిటీ, పార్లమెంట్ నాయకులు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 616 కోట్లతో వర్సిటీ వార్షిక బడ్జెట్

**- మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆరేళ్ల సివిల్ ఇంజనీరింగ్ కోర్సు**

**- జర్నలిజంలో పీజీ డిప్లమో, రక్షణ ఉద్యోగులు ఫిట్‌నెట్ ట్రైనర్, యోగా డిప్లమో కోర్సు,**

**- సిఏ లకు పిహెచ్‌డిలో ప్రశేశాల కల్పనకు సెనేట్‌లో నిర్ణయం**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం వార్షిక బడ్జెట్‌ను 616.04 కోట్లతో సిద్ధం చేశారు. గురువారం ఉదయం జరిగిన అకడమిక్ సెనేట్ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలను సభ్యులముందుంచారు. సమావేశ వివరాలను వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు వెల్లడించారు. ఈ సంవత్సరం వర్సిటీకి బ్లాక్ గ్రాంట్ రూపంలో 408.24 కోట్లు సమకూరే అవకాశం ఉంది. అంతర్గత నిధుల నుంచి వర్సిటీ మరో 207.8 కోట్లను సమకూర్చుకోనుంది.

బడ్జెట్ ప్రతిపాదనలను పరిశీలిస్తే శాశ్వత ఉద్యోగులకు వేతనాలుగా రూ 242.34, పెన్షన్ రూపంలో రూ 165.90 కోట్లు, తాత్కాలిక, బోధనేతర సిబ్బందికి వేతనాలుగా రూ 21.50 కోట్లు, మరో రూ 186.30 రూపాయలు విభాగాల నిర్వహణ, పరీక్షలు, అభివృద్ది కార్యక్రమాలకు వెచ్చించనున్నారు. వీటిలో యూజీసీ ఎరియర్స్‌గా బోధన సిబ్బందికి రూ 36 కోట్లు చెల్లించాలి.

వర్సిటీ విద్యాసంబంధ కార్యక్రమాలలో భాగంగా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఆరేళ్ల సమీకృత ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ కోర్సు, ఎం.ఆర్ ఓరియంటల్ కళాశాలలో ఐదేళ్ల బిఏఓరియంటల్ లాంగ్వేజ్ కోర్సు నిర్వహణ, జర్నలిజంలో ఏడాది కాలవ్యవధి కలిగిన పిజి డిప్లమో కోర్సును, రక్షణ రంగ ఉద్యోగులకు ఫిట్‌నెస్ ట్రైనర్‌కోర్సు, యోగాలో ఆరు నెలల యోగా సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించాలని నిర్ణయించారు. సిఏ చదివిన వారికి పిహెచ్‌డి పార్ట్‌టైం, ఫుల్‌టైం కోర్సుల్లో ప్రవేశాలు వర్సిటీ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి అందించనున్నారు.

**అభివృద్ధికి అగ్రతాంబూలం....**

వర్సిటీలో రానున్న ఏడాది కాలంలో పలు అభివృద్ది కార్యక్రమాలను చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. వీటిని సెనేట్ సభ్యులకు వివరించారు. వీటిలో భాగంగా ఏయూ హెల్త్ సెంటర్‌లో మొదటి అంతస్థు నిర్మాణం, శివాజిపాలెంలో ఉద్యోగుల వసతిగృహాల నిర్మాణం, సౌత్,నార్త్ క్యాంపస్‌లో గ్రావిటీ ద్వారా నీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు, శివాజిపాలెం మహిళా కళాశాలలో ప్రయోగశాలలు అదనపు అంతస్థు నిర్మాణం, ఇన్నోవేషన్ సెంటర్ రెండో అంతస్థు నిర్మాణం, సిఏఓ భవనం రెండో అంతస్థు, మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి భవనం నిర్మాణం, నార్త్ క్యాంపస్‌లో రక్షణ గోడ నిర్మాణం, పరిశోధకుల వసతిగృహంలో శౌచాలయాలు, షష్టిపూర్తి మహల్‌ను ఆధునీకరించడం, వర్సిటీ పాఠశాల పరిసరాలలో డ్రెయిన్ల నిర్మాణం, గోల్డెన్ జూబ్లీ మైదానం వద్ద ప్రవేశ ద్వారం నిర్మాణం, క్రీడా మైధానాల అభివృద్ధి, ఆధునీకరణతో పాలు మరికొన్ని అభివృద్ది కార్యక్రమాలు చేయాలని ప్రతిపాదించారు.

సమావేశంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, మాజీ వీసీలు ఆచార్య కె.వి రమణ, ఎల్.వేణుగోపాల రెడ్డి, బీల సత్యనారాయణ, జి.ఎస్.ఎన్ రాజు, పాలక మండలి సభ్యులు కె.రామ మోహన రావు, ఎన్.బాబయ్య, జి.శశిభూషణ రావు, సెనేట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా తనయుడు, భార్య ప్రచారం



యు.కొత్తపల్లి: కొత్తపల్లి మండలం లో పిఠాపురం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ కి రోజురోజుకు జనాదరణ పెరుగుతుంది కొత్తపల్లి మండలం లో గురువారం కొమరగిరి గ్రామంలో ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ప్రచారం నిర్వహించగా వర్మకు మద్దతుగా గెలుపే లక్ష్యంగా అంటూ నాగుల పల్లి గ్రామంలో వర్మ సతీమణి ప్రచారం నిర్వహించారు.

మరోపక్క తండ్రికి విజయాన్ని అందించాలంటూ కొత్తపల్లి గ్రామం పురవీధుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వర్మ తనయుడు గిరీష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేసిన పిఠాపురం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ వి ఎస్ ఎన్ వర్మకి సైకిల్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని కోరారు నియోజకవర్గంలో తెలుగుదేశం విజయం సాధించడం ఖాయమని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం తెలుగుదేశం రాష్ట్రంలో ప్రజల కోసం చేసిన అభివృద్ధి మరోసారి తెలుగుదేశానికి ప్రజలు పట్టం కడతారని మరోపక్క వాకతిప్ప గ్రామంలో రావు మాధవరావు మరోపక్క ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో రావు అక్షయ్ తొండం సురేష్ పొన్నగంటి రామకృష్ణ గంగాధర్, బసవ బాబురావు హచ్చిన బాబురావు మంజుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# వైసిపితోనే భావితరాల భవిష్యత్ సాధ్యం



రోలుగుంట: భావితరాల భవిష్యత్ కోసం జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని వైసిపి నియోజకవర్గ అభ్యర్థి కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం రోలుగుంట, బలిజిపాలెం, కె.నాయుడుపాలెం, గుండుబాడు, కొండపాలెం, కొమరవోలు గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి జగన్‌తోనే సాధ్యమన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రిని చేసి ప్రతీ కుటుంబం నవరత్నాలను అందుకోవాలన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే రాజన్న రాజ్యం మరలా వస్తుందన్నారు. అదే విధంగా ప్రచారంలో భాగంగా ధర్మశ్రీ పకోడి వేశారు. ఒక షాపులో వస్తువులను ఆయన దగ్గరుండి అమ్మారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షుడు మడ్డు అప్పలనాయుడు పోతల శ్రీనివాసరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, మడ్డు తాతబాబు, గవిరెడ్డి నానిబాబు, గొల్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పౌషకాహార లోప నివారణకు ప్రత్యేక నివారణ చర్యలు



రోలుగుంట: పోషకాహార లోపంతో అనారోగ్య బారినపడుతున్న శిశువులు, గర్భిణీలు, బాలింతలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఒ ఎం.శ్రీకళ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రోలుగుంట, కొమరవోలు, అంగన్వాడీకేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. పిల్లలను, గర్భిణీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రాల్లో నమోదుచేసుకొని ఎప్పటికప్పుడు వారి బరువును చూసి వారికి కావల్సిన పోషకాహారం మోతాదులో అందుతుందన్నారు. పిల్లలు ప్రతీ రోజు పోషకాహారంలో అన్నం, ఆకుకూర, పప్పుతో పాటు గుడ్లు అందిస్తూ ఇంకా పోషణ లోపం ఉన్న పిల్లలు ఉంటే ప్రత్యేకంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు జయలక్ష్మి, కృష్ణవేణి, ఆనంత పాల్గొన్నారు.

## దోపిడీ లేని సమాజాన్ని స్థాపించండి



జనసేన పార్లమెంట్ అభ్యర్థి. లక్ష్మి నారాయణ. విశాఖ తూర్పు అభ్యర్థి. కోన తాత రావు జనసేన నేత లు బొలిశెట్టి సత్యనారాయణ. గురువారం మద్దిలపాలెం ఏఐటీయూసీ కార్యాలయం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పడాల రమణ తో కలిసి రు ఈ సందర్భంగా 9.10.వార్డులు నుండి వచ్చిన సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు తో కలిసి కృష్ణా కాలేజీ రోడ్ లో భారీ సభలో లక్ష్మి నారాయణ మాట్లాడు తు కలుషితమవుతన్న దేశ.రాష్ట్ర రాజకీయ ల ను నుండి ప్రజలు ను కాపాడాలి అలానే అవినీతి అక్రమాలు ఆకలి. దోపిడీ లేని సమాజం కోసం వామపక్ష లు బలపరిచిన జనసేన అభ్యర్థులు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి మని కోరారు ఈ కార్యక్రమం లో సిపిఐ. ఏఐటీయూసీ నాయకులు. పడాల గోవింద్. కోట సత్తి బాబు. ఏ. శంకర్. ఎల్. గోవింద్. దీప్రతాప్. బుజ్జి. కుమార్. గోపి శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు సహకరించండి



పెదగంట్యాడ : ఏప్రిల్ 11న జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఉక్కు కార్మిక సంఘాలు సహకరించాలని సౌత్ ఏసీపీ కె ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్టీల్‌ప్లాంట్ పోలీస్టేషన్ ప్రాంగణంలో పోలీసు యంత్రాంగం గురువారం ఉక్కు కార్మిక సంఘాల నేతలకు సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎన్నికల కోడ్‌పై అవగాహన, ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సౌత్ ఏసీపీ అవగాహన కల్పించారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు యంత్రాంగంతో కార్మిక సంఘాలు, రాజకీయపార్టీల నేతలు సహకరించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియామళికి అనుగుణంగా కార్మిక సంఘాలు వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్టీల్‌ప్లాంట్ సిఐ డివివి సతీష్‌కుమార్, ఎస్సై ఎమ్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి ఓటు వేయండి



రోలుగుంట: అభివృద్ధి చేసి ఓటు వేయాలని చోడవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కెఎస్ఎన్ఎస్.రాజు పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఎంకె.పట్నం, బిబి.పట్నం, రత్నంపేట, వడ్డిప, అర్ల, రాజన్నపేట, బుచ్చెంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం చేసిన చేసిన అభివృద్ధి చూసి ఓటు వేయాలన్నారు. ఓటు అడిగే హక్కు తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. రోలుగుంట మండలంలోని గిరిజన గ్రామాలకు టిడిపి హయాంలోనే కోట్లు వెచ్చించి రహదారి సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గుములూరు చంద్రమౌళి, గండి సింహాద్రి, పిట్ల బుల్లిబాబు, పూడివెంకటరమణ, ఉలబాల పోతురాజునాయుడు, రమణబాబు, వరహాలపడాల్, పిట్ల అప్పలనాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పరీక్ష పేపర్ లీకేజీపై దర్యాప్తు



రోలుగుంట: బుధవారం రోలుగుంట జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగి భౌతికశాస్త్రం పేపర్ లీకేజీ వ్యవహారంలో నలుగురు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఉమా మహేశ్వ రరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఐటి సెక్షన్ కింద కేసు నమోదు చేశామన్నారు. ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రాథమిక విచారణలో బుధవారం ఫోన్ ద్వారా పోటీ తీసిన పరీక్ష పేపర్ కె.దారబాబు, తన వాట్సాప్ ద్వారా తెలుగు ఉపాధ్యాయుడు పరశు రాంకు, పరశురాం ఇదే పాఠశాలలో విద్యావాలంటీర్‌గా పని చేస్తున్న చిరంజీవికి పంపినట్లు తేలిందన్నారు. అయితే చిరంజీవి తర్వాత తన ఫోన్ వాట్సాప్ ద్వారా ఎంత మందికి షేర్ చేశారనే దానిపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ కేసుపై ఐటి సెక్షన్ 420, 188, 488 సెక్షన్‌ల కింద నమోదు చేసినట్లు తెలిపారు.

# స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లో జనసేన కార్యాలయం ప్రారంభం



పెదగంట్యాడ : ఉక్కునగరంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని సెక్టార్ - 5 కాంప్లెక్స్ సమీపంలో గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం జనసేన నాయకులు జి సోమన్న మాట్లాడుతూ ఏప్రిల్ 11న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన అభ్యర్థులను గెలిపించాలని కార్మిక వర్గాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి కిరణ్‌కుమార్, డి కామేశ్వరరావు, సిపిఐ నాయకులు బూసి పరమేశ్వరి, జి బోసుబాబు, సీపీఎమ్ నాయకులు వైటి దాస్, ఎన్ అప్పారావు, డిసిహెచ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విజయభేరి

నర్సీపట్నం : దేశవ్యాప్తంగా 3వ తరగతి నుండి 10వ తరగతి వరకూ జరిగిన ఐఎన్‌టిఎస్ఒ(ఇండియన్ నేషనల్ టాలంట్ సెర్చ్ ఒలింపియాడ్) పరీక్ష ఫలితాల్లో స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు మరొకసారి రికార్డు స్థాయి అత్యధిక ర్యాంకులు సాధించి ల్యాప్‌టాప్, టాబ్, సైంటిఫిక్ క్యాలుక్యులేటర్స్, బంగారు పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆన్‌రాక్ అల్యూమినియం కంపెనీ ఏజిఎం డివి.రామకృష్ణ, డిగ్రీ కళాశాల ఇంగ్లీషు లెక్చలర్ ఎం.బేబివిజయశ్రీ విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ ప్రత్యేక రీతిలో ఏర్పాటు చేసిన టెక్నో సిలబస్ వల్ల చాలా మంది విద్యార్థులు, జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్లలో మంచి ఫలితాలు సాధించడం వల్ల శ్రీ చైతన్య నెంబరు-1 స్కూల్‌గా పేరు తెచ్చుకుందన్నారు.

ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో మొదటి స్థాయి ఐఎన్‌టిఎస్ఒ పరీక్షల్లో 146 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ద్వితీయ స్థాయి పరీక్షకు హాజరు కాగా 7వ తరగతికి చెందిన డిఎస్ఎస్.అరవింద్ ల్యాబ్‌టాప్‌ను, 3వ తరగతికి చెందిన కె.మిల్కీమోసెస్‌రాయ్ ట్యాబ్‌ను, ఐదుగురు సైంటిపిక్ క్యాలుక్యులేటర్లు, ఎనిమిది మంది జామెంట్రీబాక్సులు, 72 మంది విద్యార్థులు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారని తెలిపారు.

ప్రత్యేకంగా అకాడమిక్ ప్రోగ్రాం, మైక్రోలెవెల్ టీచింగ్, అంకితభావం గల ఉపాధ్యాయుల కృషి వలనే తాము ఇటువంటి ఘన విజయాలు సాధిస్తున్నామని ఉత్తరాంధ్ర ఏజిఎం సురేష్ తెలిపారు.

బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను సంస్థ జోనల్ ఆర్ఐ.మాకిరెడ్డి రమణ, డైరెక్టర్ సీమాచరణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ చాగంటి సంతోష్, ఒలింపియాడ్ ఇన్‌చార్జ్ జి.సత్యనారాయణమూర్తి, ఎం.గౌరీపార్వతి, ప్రాథమిక ఇన్‌చార్జ్ మైథిలి, సత్యప్రభ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నవరం దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మెన్ ఐవి.రోహిత్



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం చైర్మన్ రాజా ఐ.వి. రోహిత్ గురువారం దేవస్థానం లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు మెయింటినెన్స్ పరిశీలన కార్యక్రమాలలో భాగంగా ఉదయం నుండి కొండదిగువన సత్యనికేతన్ సత్రం, వాహనశాల,గిరి ప్రదక్షిణ రోడ్డు,సత్య గిరి పై నక్షత్రవనం,వేద పాఠశాల,సోలార్ వన్ మేగావాట్స్ మరియు చెందుర్తి గ్రామంలో గల దేవస్థానమునకు సంబంధించిన సర్వే నంబర్ వన్ నందు 150 ఎకరాలు కొండ కాలీ స్థలం వివిధ విభాగాలలో అభివృద్ధి చెందుతున్న పనులను పరిశీలన నిమిత్తం ఆయా విభాగాలను పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఐవి.రోహిత్ కూడా దేవస్థానం సిబ్బందిడిఇ.రామకృష్ణ, ఏఈరాంబాబు,విశ్వనాదుల.సత్యనారాయణ,సూపరింటెండెంట్ లక్ష్మణ స్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ రవి, చైర్మన్ సీసీ, అత్తి.సత్యనారాయణ, రాంజీ తదితరులు పాల్గొన్నారు. వీరికి అభివృద్ధి పనుల్లో భాగంగా సిబ్బందికి తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.

# హైవేపై చేపల లారీ బోల్తా



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం బైపాస్ వై జంక్షన్ వద్ద డివైడర్ పెకి దూసుకొని వెళ్ళి సెంట్రల్ లైటింగ్ ట్రాన్స్ఫర్మర్ ను ఢీ కొట్టి బోల్తా పడింది.వివరాల్లోకి వెళ్ళితే చేపల లోడుతో ఉన్న లారీ రాజమండ్రి వైపు నుండి అతి వేగంగా వస్తూ అన్నవరం బైపాస్ వద్ద బోల్తా పడింది.దీనికి డ్రైవర్ నిద్రమత్తే కారణమని తెలియజేసారు.ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.వివరాలు తెలుసుకొన్న యాజమాన్యం హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలో ఉన్న తుని ఏరియా ఆసుపత్రికి తరలించి వాహనములో ఉన్న చేపల లోడును వేరే వాహనంలోకి ఎక్కించి తరలించారు.

# కనకదుర్గ ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వేర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మూల నక్షత్రం సందర్భంగా తొలిపావంచాల వద్ద వేంచేసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి శ్రీ సూక్త విధానంగా అమ్మవారికి షోడశోపచారాలతో పూజ చేసి అనంతరం ఆలయ అర్చకులు, పురోహితులు కూచిభట్ల.ప్రసాద్, చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కొంపెల్ల.మూర్తి,పెండ్యాల.లక్ష్మీనారాయణ తదితరుల ఆధ్వర్యంలో శ్రీసూక్త పారాయణ చేస్తూ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అమ్మవారికి మంగళ కరమైన హారతి సమర్పించి ప్రసాదాన్ని నివేదన చేసి మంత్రపుష్పాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# విశ్వరూప్ కుటుంభసభ్యులు ప్రచారం



అమలాపురం ,అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్ తండ్రి తరపున విస్తృతంగా ప్రచారం సాగిస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలను ప్రతీ పేదవాడికి చేరువైయ్యేటట్లు కృషి చేస్తామని రానున్న ఎన్నికల్లో తన తండ్రిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గురువారం రూరల్ మండలాల్లో ఇందుపల్లి, గరువులో గల గ్రామదేవతకు పూజలు చేసి అనంతరం బొంతువారిపేటలో గల అంబేద్కర్ విగ్రాహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జల్లివారిపేట, భట్నపాలెం, సాకుర్రుగున్నేపల్లి తదితర ప్రాంతాలలో ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బొంతు గోవిందశెట్టి, జల్లి ఆనందరావు, కుడుపూడి నాగరాజు, బొంతు ప్రకాశ్, సూదా గణపతి, పెద్దపూడి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భార్య ప్రచారం :**

అమలాపురం మండల పరిధిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పినిపే బేబీమీనాక్షి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం అమలాపురం పట్టణ పరిధి 6వ వార్డులో ప్రచారం నిర్వహించారు. అలాగే వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు పథకాలు గురించి ప్రజలు వివరించారు. ఆమె తో పాటు నాయకులు నల్లా శివాజి, వంటెద్దు నాయుడు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రచారంలోఅడుగడున ఆనురాధకు జననీరాజనం గోడిలో పోటెత్తిన జనం



అల్లవరం :ప్రజలకు సేవచేయ్యాలన్న సేవా దృక్పదంతో చంద్రి అడుగుజాడల్లో నడుస్తూ తండ్రి ఆశయాలను నేరవేర్చేందుకు రాజకీయ ప్రవేశం చేసి విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్న అమలాపురం పార్లమెంట్ అభ్యర్థిని చింతా అనురాధకు నియోజకవర్గం లోని ప్రజలు నీరాజనం పలుకుతున్నారు. గురువారం గోడి గ్రామంలో ఆమె ప్రచారంలో పాల్గొని గడపగడపకూ తిరుగుతూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఆమె ప్రచారం చేస్తుంటే మహిళలు హారతులిచ్చి ఆమెకు స్వాగతం పలుకుతున్నారు. జగన్ మోహన్‌రెడ్డి అనురాధకు వైసీపీ పార్లమెంట్ టిక్కెట్ ఇవ్వడంపై ప్రజల్లో విశేష స్పందన లభించింది. జగన్ తనపై ఉంచిన నమ్మకానికి కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొనుకు బాబుజీ, ఇళ్ళ శేషారావు. బొమ్మి ఇజ్రాయిల్, బొక్కా శ్రీను, నాతి శ్రీనివాసరావు, బొంతు శ్రీను, వాసంశెట్టి నరసింహరావు, యల్లమిల్లి బోసు, కలగటి ఏసుబాబు, మెరికల శ్రీను, గుంటూరి బాలరాజు, దత్తుడు రాజు, గాంధీరాజు, బళ్ళ కమలతేజ అదిక సంఖ్యంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమిలిలో కథ అడ్డం తిరిగింది !...

- శ్రీభరత్ రాకతో తెలుగు తమ్ముళ్లలో కొత్త ఉత్సాహం
- భీమిలి కోట తమదే అంటున్న హరి
- సమాలోచనలో అవంతి వర్గం
- అవంతికి చెక్ పెట్టే విధంగా పావులు కదుపుతున్న టీడీపీ నేతలు
- జనసేన అభ్యర్థి సందీప్‌పై అవంతి వర్గం దాడి



మధురవాడ: సార్వత్రిక ఎన్నికల వేళ ప్రధాన పార్టీలు తమ అధిపత్యానికి కసరత్తులు ప్రారంభించాయి. భీమిలి నుంచి గంటా తప్పుకోవడంతో నిరాశ పడ్డ టీడీపీ శ్రేణుల కు రాజకీయాల్లో అపార అనుభవం వున్న హరికి రాజకీయ దిగ్గజం, అజాతశతృవు, సీనియర్ టీడీపీ నాయకుడు, దివంగత ఎంవివిఎస్ మూర్తి మనమడు, యువకుడైన శ్రీభరత్ వీరికి తోడుగా మాజీ ఎమ్మెల్యే, సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, భీమిలిలో బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన కర్రి శీతారాంల కలయికతో భీమిలి రాజకీయం ఊపందుకొంది. వీరి కలయికలో ప్రచారం చెయ్యడంతో టీడీపీలో కొత్త ఉత్సాహం ఉరకలేస్తోంది, రోడ్ షోలతో తమదైన శైలిలో దూసుకుపోతున్న టీడీపీని చూసి అవంతిని సమాలోచనలో పడేసింది. ఇదే కొనసాగితే తన గెలుపు నల్లేరు మీద నడకేనని ముఖ్య అనుచరుల వద్ద వాపోయినట్టు సమాచారం, మొదట్లో వార్ వన్ సైడ్ అనే విధంగా భీమిలీ కోటకు రాజు నేనే అన్న అవంతికి ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని చెప్పాలి. ఇప్పటికే వైసీపీలో జంపింగ్ నాయకులు ఆధిపత్యం కోసం కుమ్ములాట మొదలుపెట్టడంతో అసమ్మతి సెగ తగలక మానదని రాజకీయ విశ్లేషకుల అంచనా, అవంతి కార్యకర్తలపై అనేక సార్లు కోపగించుకోవడంతో ప్రచారాలకు దూరంగా వుంటున్నారు, మరో పక్క విశాఖ రాజకీయాలను తనవైపు తిప్పుకోగల రాజకీయ చతురుడు సబ్బం హరి, భీమిలి నుంచి బరిలో దిగుతున్న హరిని ఎదుర్కోవడం ఎవ్వరికైనా కష్టమే అని రాజకీయ విశ్లేషకులు అంచనా. మరి విజయం ఎవరిని వరిస్తుందో? మరో నెల రోజుల్లో వీరి జాతకాలు తెలుస్తాయి. నియోజకవర్గంలో మధురవాడ ఓటర్లు కీలకంగా మారడంతో ఈ ప్రాంతంపై అభ్యర్థులు దృష్టిసారిస్తున్నారు. అయితే ఎక్కవ శాతం టీడీపీ కీలకమైన నాయకులు మధురవాడ, భీమిలీ, ఆనందపురం ప్రాంతాల్లో టీడీపీ కప్పుకున్న కండువాలు మారకపోవడంతో వైకాపా అభ్యర్థి ముత్తంశెట్టికి పెద్ద షాక్ తగిలే అవకాశం గట్టిగా కనిపిస్తోంది. గతంలో ప్రజారాజ్యం పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ముత్తంశెట్టి తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకున్నారు. సమస్య ఉన్న దగ్గరకు స్వయంగా వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొని దగ్గరకు చేర్చుకునే వారని అప్పుడు చెప్పేవారు. ఇప్పుడు ఆ ఊసే లేదు కార్యకర్తలు, స్థానిక ప్రజలు వెళ్లాలన్నా ముత్తంశెట్టి దర్శనం దొరకడం కష్టం గా ఉందని సాక్ష్యతు పార్టీ శ్రేణులే గుసగుసలు ఆడుతున్నారు. మంత్రి అవ్వాలని కోరికతోనే భీమిలి వచ్చారు తప్ప నిజంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు అందించాలని చిత్తశుద్ధి లేదని ఆ పార్టీ వర్గాలే చర్చించుకొంటున్నారు, ఒకప్పుడు ఎమ్మెల్యేగా చేసిన ప్రాంతం నుంచి అయితే తన గెలుపు సులువు అవుతుందనే భీమిలిని ఎంచుకున్నారని రాజకీయ నాయకుల విశ్లేషణ. ఇదే ధోరణి కొనసాగితే అవంతికి కష్టకాలం తప్పదని అభిప్రాయపడుతున్నారు. అందివొచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో దిట్టైనా టిడిపి అభ్యర్థి సబ్బంహరి చురుకుగా పావులు కదుపుతున్నారు.

## జనసేన అభ్యర్థి సందీప్‌పై అవంతి వర్గం దాడి

మరో వైపు అవంతి వర్గీయులు చిప్పాడలోని ఓ ప్రచార సభలో జనసేన భీమిలి అభ్యర్థి పంచకర్ల సందీప్ పై చేసిన దాడితో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు, ఇప్పుడే ఇలా ఉంటే అవంతి గెలిస్తే తమపరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు గెలుపు వన్ సైడ్ అనుకున్న అవంతి ఇప్పుడు సంకోచంలో పడ్డారని చెబుతున్నారు. భీమిలీలో అవంతికి అసమ్మతి సెగ ప్రస్తుతం గట్టిగానే రేగుతోంది.

# గాజువాక టీడీపీలో ముసలం..

- వార్డుల వారీగా కార్యకర్తల దూరం
- ఎమ్మెల్యే వ్యవహారశైలితో బేజారు
- తెలుగుతమ్ముళ్ల రాజీనామాల జోరు
- పల్లాకు అసమ్మతినాయకుల ఝలక్
- పరాజయం తప్పదంటున్న పచ్చతమ్ముళ్లు



గాజువాక: సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగినప్పటినుంచి యావత్ రాష్ట్రం దృష్టిని ఆకర్షిస్తుంది గాజువాక నియోజకవర్గం. ప్రతి ఎన్నికల్లోనూ తనదైన ప్రత్యేకతను సంతరించుకుంటూ అందరి చూపులను తనవైపు తిప్పుకొనే గాజువాక నియోజకవర్గంలో ఎన్నికలవేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. గత ఎన్నికల్లో తెలుగుదేశం జెండాను ఎగురవేసి పార్టీకి కంచుకోటగా మారిన గాజువాకలో తెలుగుదేశం పార్టీకి గడ్డు పరిస్తితులు నెలకొన్నాయా..? జెండాను ఎగురవేయాలన్న అధినేత ఆశలు ఆవిరవ్వనున్నాయా..? ఉక్కు నగరంగా పేరొందిన విశాఖ నగరానికి తలమానికంగా అభివృద్ధి చెందిన గాజువాకలో టిడిపికి కాలం చెల్లబోతుందా అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావుతో విభేదాల కారణంగా పార్టీ సీనియర్ నాయకులలో కొందరు టిడిపిని వదలి వెళ్లేందుకు క్యూ కట్టగా, మరికొందరు పార్టీలో ఉంటూనే ఇతర అభ్యర్థులకు అంతర్గత మద్దతు తెలిపే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఓ వైపు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇదే నియోజకవర్గంలో బరిలో ఉండటంతో నియోజకవర్గంలోని ఓటర్లలో అధికశాతం కాపు సామాజికవర్గానికి చెందిన వారు కావటం, అంతే కాకుండా యువత అధిక సంఖ్యలో ఉండటంతో అనుకూల పవనాలు జనసేన వైపు వీచే అవకాశాలు ఎక్కువగా ఉన్న తరుణంలో టిడిపిలోని అంతర్గత విభేదాలతో మరింత నష్టం కలిగించే అంశంగా పరిణమించింది. పార్టీలో సీనియర్లకు తగిన ప్రాధాన్యత కరువయిందని గత కొంతకాలంగా నిరసనగళం వినిపించిన వారంతా పార్టీకి గుడ్ బై చెప్పి ఎవరిదారి వారు చూసుకోవటంతో ఈ ఎన్నికలలో స్థానికంగా టిడిపికి భంగపాటు తప్పదన్న వాదన బలంగానే వినిపిస్తుంది. నిన్నమొన్నటి వరకు తనకున్న సామాజికవర్గ బలంతో విజయం తనదే అంటూ చెప్పిన పల్లా ఒక్కసారిగా సీనియర్ నాయకులంతా వరుస ఝలక్ లు ఇవ్వటంతో ఏమి చేయాలో అర్థంకానీ అయోమయస్థితిలో ఉన్నట్లు తెలుస్తుంది. స్థానికేతరులను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండరంటూ కేవలం పవన్ కళ్యాణ్ లక్ష్యంగా ప్రచారంలో దూకుడు పెంచిన పల్లా స్థానికంగా తనకు మద్దతుగా నిలిచిన నేతలే తిరుగుబాటు బావుటా ఎగురవేయటంతో తల పట్టుకుంటున్నట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా గాజువాక పేరు మారుమ్రోగుతున్న తరుణంలో అంతర్గత విభేదాల కారణంగా టిడిపి మనుగడ కోల్పోయే పరిస్థితి నెలకొంది. గతంలో మూడుసార్లు బరిలోనిలిచి ఓటమిపాలైన తిప్పల.నాగిరెడ్డి వైసిపి తరపున బరిలో ఉండి సానుభూతితో లబ్ది పొందాలనే ఆలోచనతో చాపకింద నీరులా క్యాడర్‌ను బలోపేతం చేసుకొనే పనిలో ఉండగా పల్లా మాత్రం కార్యకర్తల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తన ఓటమికి తానే బాటలు వేస్తున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా పల్లా తన తప్పులు సరిదిద్దుకొని గెలుపుబాటలో పయనించే ప్రయత్నం చేస్తారో లేక నా రూటే సెపరేటు అని ఓటమి అంచులకు చేరుతారో వేచి చూడాల్సిందే..!

# కొణతాల సీతారాం ఎన్నికల గుర్తు గ్యాస్ సిలిండర్

- గురువారం మధ్యాహ్నం కేటాయించిన ఎన్నికల కమిషన్
- ఇది సామాన్యుడి సింబల్ అంటూ క్యాడర్ హర్షాతిరేకాలు



అనకాపల్లి : అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల సీతారాంకు ఎన్నికల కమిషన్ గ్యాస్ సిలిండర్ గుర్తు కేటాయించింది. గురువారం మధ్యాహ్నం ఈ మేరకు ఆదేశాలు జారీ అయ్యాయి. అనకాపల్లి ఆర్డీవో సూర్యకళ అధికారికంగా గుర్తును ప్రకటించారు. గత ఏడాది జూన్ 28 వ తేదీన జనసేన పార్టీలో చేరిన సీతారాం నాటి నుంచి నేటి వరకు జనం మధ్యనే ఉంటూ అనేక సేవా కార్యక్రమా లు నిర్వహిం చారు. బీద కుటుంబాలకు నెల వారీ నిత్యావసర సరు కులు అంద జేయడం, సాగునీటి బోర్లు వేయిం చడం, అవసరమైన గ్రామాల కు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, విద్యార్థు లకు సైకిళ్లు పంపిణీ, నిరుపేద కుటుం బాలకు వైద్య సాయం, గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణకు లెక్కకు మిక్కిలిగా ఆర్థిక సాయం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఏ రోజు జనసేన టికెట్ తనకు ఇవ్వాలని మొండి పట్టు పట్టలేదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఇక్కడ నుంచి పోటీ చేయాలని కోరారు. లేదా స్థానికుల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా తాను గెలిపిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు అవకాశం ఉంటే పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన తనకు టికెట్ ఇచ్చేలా పరిశీలన చేయాలని కోరుతూ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. కాగా అవేవీ చేయకుండా జనసేన అధిష్టానం స్థానికేతరుడైన పరుచూరి భాస్కర రావుకు టికెట్ కేటాయించడంతో సీతారాం తిరుగుబావుటా ఎగురవేశారు. స్థానికేతరులకు టికెట్ కేటాయింపుపై అధిష్టానంతో మాట్లాడదామనుకున్నా అతనికి ఆ అవకాశం లభించలేదు. దీంతో అనకాపల్లి అసెంబ్లీ స్థానం జనసేన కోల్పోకూడదనే ఉద్దేశంతో రెబల్ గా పోటీ చేసి గెలిచి ఈ సీటును పవన్ కళ్యాణ్ కు అంకితం ఇస్తామని చెప్పి నామినేషన్ వేశారు. తదనంతర ప్రక్రియలో అతనికి గ్యాస్ సిలిండర్ గుర్తు లభించింది. ఇదిలావుండగా సీతారాంకు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి ఫాలోయింగ్ ఉంది. అతని నామినేషన్ ఘట్టానికి అశేషంగా జనం తరలిరావడం దీనికి ఉదాహరణ. సీతారాంకు టికెట్ దక్కకపోవడం పట్ల సామాన్య ప్రజలు కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితులు ప్రస్తుతం ఉన్నాయి.

ఎలాంటి పదవి లేకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన సీతారాంకు అధికారం ఉంటే మరింత సంక్షేమం చేకూరుస్తాడనే నమ్మకం ప్రజల్లో కనిపిస్తోంది. అలాగే అతనికి కేటాయించిన సిలెండర్ గుర్తు కూడా సామాన్యులకు చేరువ గా ఉండే గుర్తు కావడంతో అతని క్యాడర్ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది.

# ఓపెన్‌గానే పొత్తు పెట్టుకుంటాం



మదనపల్లి: మదనపల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి.. వైసిపి పై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో వ్యక్తిగతంగా జగన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ.. వామపక్షాలతో కలిసి జనసేన పోటీ చేస్తుందని.. అధికారం తమదేనని ధీమా వ్యక్తం చేసారు. వైసిపి అంటే టిడిపికి భయం.. వైసీపీని చూసి టీడీపీ భయపడుతోందని.. వైసీపీకి సరైన పార్టీ జనసేనేనని పవన్ కళ్యాన్ పేర్కొన్నారు. కేసీఆర్ సైకిల్ చైన్ తెంపేశారని, సైకిల్ పాతబడిపోయిందని పవన్ ఎద్దేవా చేశారు. శాసనసభకే వెళ్లని ప్రతిపక్షనేత రాష్ట్రానికి అవసరమా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో బీఎస్పీ, వామపక్షాలతో కలిసి జనసేన పోటీ చేస్తోందని తెలిపారు. ఏ పార్టీతోనైనా పొత్తు కావాలంటే బహిరంగానే ప్రకటిస్తాను కానీ జగన్‌లా మోదీ కాళ్లు పట్టుకోనని మండిపడ్డారు.

# వివేకా హత్యకేసులో మరో ముగ్గురి అరెస్టు

పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన ప్రధాన అనుచరుడైన ఎర్ర గంగిరెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డి, ఇంట్లో పనిచేసే లక్ష్మి కుమారుడు ప్రకాశ్‌ను అరెస్టు చేసినట్టు పులివెందుల పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. హత్యానంతరం సాక్ష్యాలు తారుమారు చేసిన వ్యవహారంలో ఈ ముగ్గురిని అరెస్టు చేసినట్టు పోలీసులు వివరించారు.

## అప్పుడు పారికర్ ఆగ్రహంతో ఉన్నారు: రాజ్‌నాథ్

పనాజీ: ఉరీ ఉగ్రదాడి అనంతరం అప్పటి రక్షణ శాఖ మంత్రి మనోహర్ పారికర్ స్పందించిన తీరును కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేసుకున్నారు. గురువారం గోవా రాజధాని పనాజీలో పారికర్ సంతాప సభ జరిగింది. దానిలో పాల్గొన్న రాజనాథ్ ఆనాటి పరిస్థితుల గురించి మాట్లాడారు.

ఉరీ ఘటన జరిగిన తరవాత ప్రధాని నరేంద్ర మోదీ మాలో ఇద్దరు, ముగ్గురిని పిలిపించారు.




# ఐపీఎస్‌ల బదిలీ సరికాదు

అమరావతి: ఐపీఎస్‌ల బదిలీ అంశంపై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ముగ్గురు ఐపీఎస్‌లను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేయడాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 28ఏ ప్రకారం ఎన్నికల పరిధిలోకి రాని అధికారుల మీద ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడాన్ని ప్రభుత్వం కోర్టులో సవాల్ చేసింది. ప్రత్యేకించి ఇంటెలిజెన్స్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావును బదిలీ చేయడం ఎన్నికల సంఘం పరిధిలోకి రాదని.. అలాంటప్పుడు ఈసీ ఈ నిర్ణయం తీసుకోవడం అభ్యంతరకరమని ఏజీ వాదించారు. గతంలో కేరళ, మద్రాస్ హైకోర్టులు ఇచ్చిన తీర్పులను ఆయన ఉదహరించారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com